
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 10, సెప్టెంబర్ 2023 | 16 పేజీలు

## నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఆజాన్ పోటీలు

రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ



16లో...



- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 503 పోస్టులు
- ఆన్‌లైన్‌లో పరీక్ష
- ఈ నెల 20 నుండి ధరఖాస్తుల స్వీకరణ

# నిరుద్యోగుల అసంతృప్తి

ప్రభాతవార్త, సూర్యాపేట : కొంత కాలంగా నిరుద్యోగులు ఉపాధ్యాయుల నియామక పరీక్ష(టిఆర్‌టి) నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తుండగా ఎట్టకేలకు ప్రభుత్వం పోస్టుల భర్తీకి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2017లో మొదటిసారిగా టిఆర్‌టి నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆరు సంవత్సరాల తరువాత తిరిగి ప్రభుత్వం ఉపాధ్యాయుల నియామక పరీక్షకు ప్రభుత్వం నోటిఫికేషన ఇవ్వడం, తక్కువ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవడం పట్ల నిరుద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలన్నీ నోటిఫికేషన్‌లో పేర్కొనకుండా మొక్కుబడిగా 5089 పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవడం కంటి తుడుపు చర్యలో భాగమని నిరుద్యోగులు అంటున్నారు.

వివరాలు 2లో..

## శ్రీ కృష్ణ సాయి గోకులంను ప్రారంభించిన : మంత్రి జగదీష్‌రెడ్డి



16లో...

## జిల్లాకు 1000 మెట్రిక్ టన్నుల యూరియా



16లో...

# తల్లకిందులైనట్లేనా ?

- నిలిచిన ఎన్నికల ప్రచారం
- అధికారికంగానే అందిన ఆదేశాలు
- జమిలి వార్తల నేపథ్యంలో గందరగోళం
- మహిళా రిజర్వేషన్ తలరాతలు మార్చేనా

నల్లగొండ, ప్రభాతవార్త : నిన్న మొన్నటి దాకా అధికార బిఆర్‌ఎస్‌తో పాటు, అన్ని రాజకీయ పార్టీల్లోనూ ఎన్నికల హడావిడి ఎంత ముమ్మరంగా సాగిందో అందరం చూశాం. పాలకపక్షమైతే సాదర ఖర్చులకి అడ్వాన్సుగా కొంత నగదుని సిట్టింగ్‌లకు ఇచ్చినట్లు వార్తలొచ్చాయి. ర్యాలీలు, సమీక్షలు, సంక్షేమపథకాల మంజూరీలకు సంబంధించి కసరత్తులు, ఇలా ఎంఎల్‌ఎలు తమతమ సిగ్మెంట్లలో ఎలక్షన్ కాక పుట్టించారు. కానీ ఇంతలోనే ఇంజన్ చల్లబడింది. ఎన్నికల ఖర్చుని ఆపేసి దూకుడు తగ్గించమని అధిష్ఠానం నుంచే సూచనలు అందినట్లు కొన్ని ప్రధాన పత్రికల్లో వార్తలు వెలువడ్డాయి. దీంతో ఓ వారంపాటు హడావిడి చేసిన బిఆర్‌స్ వారు ఉన్నట్టుండి అంతా సర్దేశారు.






2లో...

# నిరుద్యోగుల అసంతృప్తి

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం ఈ నోటిఫికేషన్ ఇచ్చిందని పలువురు నిరుద్యోగులు విమర్శిస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న ఖాళీలన్నీ ప్రకటించాలని నిరుద్యోగులు హైద్రాబాద్ విద్యాశాఖ డైరెక్టరేట్ కార్యాలయం ముందు ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో 22 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నందున వాటన్నింటిని భర్తీ చేయాలని ఆందోళనలు చేశారు. నిరుద్యోగులను పోలీసులు అరెస్టులు చేసిన సంగతి తెలిసిందే. ఎంతో మంది పిజిలు, బిఇడిలు చేసి ఏళ్ల తరబడి టీచర్ పోస్టులకై ఎదురు చూస్తుండగా కేవలం 5089 పోస్టులు మాత్రమే భర్తీ చేస్తుండడంతో నిరుద్యోగులు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వివిధ కేటగిరిలకు సంబంధించి 503 ఉపాధ్యాయ పోస్టులు టిఆర్‌టి ద్వారా భర్తీ చేయనున్నారు. సూర్యాపేట జిల్లాలో స్కూల్ అసిస్టెంట్లు 80, భాషాపండితులు 23, పిఇటిలు 04, సెకండరీ గ్రేడ్ టీచర్లు 78 మొత్తం 185 పోస్టులు భర్తీ చేయనున్నారు. నల్లగొండ జిల్లాలో స్కూల్ అసిస్టెంట్లు 86, భాషాపండితులు 25, వ్యాయామ ఉపాధ్యాయులు 06, సెకండరీ గ్రేడ్ టీచర్లు 102 మొత్తంగా 219 టీచర్ పోస్టులు భర్తీ చేయనున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో స్కూల్ అసిస్టెంట్లు 39, భాషాపండితులు 29, సెకండరీ గ్రేడ్ టీచర్లు 38 మొత్తంగా 99 పోస్టులు భర్తీ చేయనున్నారు. నోటిఫికేషన్ జారీ కావడంతో నిరుద్యోగులు కోచింగ్‌లకు సిద్ధమవుతున్నారు. రెండు నెలల పాటు కోచింగ్ తీసుకుని ఉపాధ్యాయ ఉద్యోగాన్ని సాధించే విధంగా కృషి చేస్తున్నారు. స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల ఖాళీలను కూడా భర్తీ చేస్తామని గతంలో ప్రభుత్వం ప్రకటించి నోటిఫికేషన్‌లో మాత్రం ఖాళీలను ప్రస్తావించలేదు. ఈ నెల 20 నుండి అక్టోబర్ 21 వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. నవంబర్ 20 నుండి 30వ తేదీ వరకు దశల వారీగా కంప్యూటర్ బేస్‌డ్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. అభ్యర్థుల గరిష్ట వయోపరిమితిని 44 సంవత్సరాలుగా నిర్ణయించారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, ఈడబ్ల్యుఎస్ అభ్యర్థులకు ఐదేళ్ల, దివ్యాంగులకు పదేళ్ల వయో పరిమితి సడలింపు ఇచ్చేలా అధికారులు నిర్ణయించారు. ధరఖాస్తు చేసుకునేందుకు ఫీజును మాత్రం విపరీతంగా పెంచారు. ధరఖాస్తు ఫీజు రూ. 1000గా నిర్ణయించారు. ఈ విషయంలో నిరుద్యోగులపై ఆర్థిక భారం పడుతుంది. ఆన్‌లైన్ పరీక్ష నిర్వహిస్తున్నందున ఫీజు పెంచినట్లు అధికారులు పేర్కొంటున్నారు. టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజి ఉంటుంది. ధరఖాస్తులు ఈ నెల 20 నుండి ప్రారంభం కానున్నందున వెబ్‌సైట్‌లో సమాచారం అందుబాటులో ఉంటుంది. గత ఆరు సంవత్సరాలుగా టిఆర్‌టి నోటిఫికేషన్ ఇవ్వకపోవడంతో ఈ సారి భారీ సంఖ్యలో ధరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఎలాగైనా ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో పుస్తకాలతో కుస్తీలు పడుతున్నారు. కోచింగ్ సెంటర్లకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. నోటిఫికేషన్‌లో పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం పరీక్షలు నిర్వహించేలా అధికారులు ఇప్పటి నుండే చర్యలు తీసుకుంటున్నారు. నేటి సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ఎలాంటి ఒత్తిడి లేని ఉద్యోగం కావడంతో అర్హత ఉన్న వారంతా పరీక్షలు మంచిగా రాసి ఉద్యోగాలు పొందాలనే సంకల్పంతో చదువుతున్నారు. పరీక్షలకు సిద్ధమై ప్రతిభను చాటనున్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు షెడ్యూల్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ధరఖాస్తుల స్వీకరణ కూడా పూర్తి అయింది. బదిలీలు, పదోన్నతులు జరిగితే మరికొన్ని ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ అయ్యే అవకాశం ఉంది. వాటిని కూడా పరిగణనలోకి తీసుకుని నోటిఫికేషన్ జారీ చేస్తే ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కలగనున్నాయి. అందుకే ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేస్తామన్నప్పటి నుండి 22 వేల ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం మాత్రం అనుకున్న మేరకు పోస్టులను నోటిఫికేషన్‌లో పేర్కొనడంతో నిరుద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. బదిలీలు, పదోన్నతుల ద్వారా ఒక వేళ పోస్టులు పెరిగినా తిరిగి నోటిఫికేషన్ ఇవ్వాల్సిందే తప్ప ప్రస్తుతం జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేసే అవకాశం ఉండదు. దీంతో నిరుద్యోగులు నిరాశ చెందుతున్నారు.

# తల్లకిందులైనట్లేనా ?

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ అయితే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియని వాయిదా వేసేసింది. ఇప్పట్లో ఈ కార్యక్రమం ఉండదని శ్రేణులకు సూచన ప్రాయంగా చెప్పేసింది. ఇంతలోనే ఇదంతా ఎందుకు జరిగిందో, ప్రధాన రాజకీయ పార్టీలు ఈ నిర్ణయాన్ని ఎందుకు తీసుకున్నాయో.,ఒకవిధంగా బహిరంగ రహస్యమే. జమిలి ఎన్నికల నిర్వహణకు కేంద్ర సమాయత్తమవుతున్నదనే వార్తల నేపధ్యంలో, తొందర పడరాదనుకున్నారు. ఐతే ఇక్కడ ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అంశం ఏమంటే.,కేంద్ర మంత్రులు కొందరు "జమిలి" ఇప్పట్లో ఉండదని చెబుతున్నప్పటికీ., కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి చేసిన తాజా వ్యాఖ్య అనుమానాలకు తావిస్తున్నది. ఏదేని అసెంబ్లీ కాలపరిమితి ఆరు మాసాలు మాత్రమే ఉన్న స్థితిలో.,అక్కడ ముందస్తు ఎన్నికలను పెట్టే అధికారం తమకున్నదని ఆయన పేర్కొన్నారు. ఇదే అందరిలో అనుమానాన్ని రేకెత్తిస్తున్నది. ఈ క్రమంలోనే బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు జాగ్రత్త పడ్డాయి. తొందరపడి ఎన్నికల ప్రచారాన్ని మొదలెడితే, డిసెంబర్‌లో జరగాల్సిన తెలంగాణా ఎన్నికలు ఒకవేళ ఇంకా ఆలస్యమైతే, ఖర్చుని తట్టుకోవడం కష్టమని వారు భావిస్తున్నారు. అందువల్ల సైలెంట్ అయిపోయారంతా. ఇదిలా ఉంటే.,మోడీ సర్కార్ మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో చూపిస్తున్న శ్రద్ధ కూడా, దేశవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల మీద తీవ్ర ప్రభావం చూపనున్నది. ఈ బృహత్తర కార్యాన్ని సాకారం చేసుకుని, మహిళల మద్దతు పొందిన తరువాతనే జాతీయ ఎన్నికలకు వెళ్లాలనే తలంపు బిజెపి సర్కార్‌లో స్పష్టంగా కనిపిస్తున్నందున, ఇది కేవలం నెలల వ్యవధిలోనే చట్టంగా జాతికి అందబోతున్నట్లు ప్రచారం జరుగుతున్న వేళ, ఇదే అందుబాటులోకి వస్తే ఇప్పుడున్న ఏ అసెంబ్లీ నియోజకవర్గం మహిళలకు రిజర్వ్ అవుతుందో కూడా ఎవ్వరూ చెప్పలేరు. ఉదాహరణకు ఖమ్మం జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాలుంటే, ఇందులో గరిష్ఠంగా 3 సీట్లను మహిళలకు అనివార్యంగా ఇవ్వాల్సి వస్తే, ఆ మూడు ఎక్కడివి అవుతాయో కూడా అర్థంకాదు. అలాంటి పరిస్థితుల్లో నాయకుల ప్రస్తుత ఊహలన్నీ తల్లకిందులవుతాయి. ఫలానా సీట్లో ఫలానా వారు కాంగ్రెస్ అభ్యర్థి-ఫలానా వారు బిఆర్ఎస్ అభ్యర్థి అని చెప్పుకోవడానికి అవకాశం లేకుండా పోతుంది. మేధావి వర్గాల్లో ఇప్పుడు జోరుగా సాగుతున్న చర్చ ఇది.

# అక్టోబర్ 8న జరిగే మారథాన్‌ను విజయవంతం చేయండి



- పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి గంగుల

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్ రన్నర్స్ అండ్ సైకిలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొట్ట మొదటిసారిగా కరీంనగర్ జిల్లాలో 8 అక్టోబర్ 2023న మారథాన్ నిర్వహించడం జరుగుతుందని మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో విడుదల చేస్తూ కరోనా మహమ్మారి అన్నిటికన్నా ముందు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని నేర్పిందని, ఇందుకు గాను ప్రతి పౌరుడు కూడా రోజులో కొంత సమయాన్ని శారీరక వ్యాయామానికి కేటాయించాల్సిన అవసరం ఉందని, ఆ అవగాహన కల్పించడం కోసమే కరీంనగర్ రన్నర్ అండ్ సైకిలిస్ట్ అసోసియేషన్ వారు జిల్లా అడ్మినిస్ట్రేషన్ సహకారంతో 8 అక్టోబర్ 2023న నిర్వహించబోతున్నారని తెలిపారు. ఈ ఈవెంట్‌లో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి అన్నారు. అనంతరం కరీంనగర్ రన్నర్స్ అండ్ సైక్లిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పసుల మహేష్ మాట్లాడుతూ.. 8 అక్టోబర్ 2023న 3 కిలోమీటర్లు, 5 కిలోమీటర్లు, 10 కిలోమీటర్లు, 21 కిలోమీటర్లు మారథాన్ ప్రతిష్టాత్మక కేబుల్ బ్రిడ్జి నుండి ప్రారంభం అవుతుందని, ఈ ఈవెంట్‌లో పాల్గొనే వారు ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. మారథాన్‌లో పాల్గొనే వారికి టీ షర్ట్స్, మెడల్, డిజిటల్ సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. అంతే కాకుండా మారథాన్‌లో పాల్గొన్న వారి కోసం అల్పాహారం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ ఈవెంట్‌లోఁ పాల్గొనే వారు ఖచ్చితంగా రన్ చేయాల్సిన అవసరం లేదని, జాగింగ్ లేదా వాకింగ్ కూడా చేయవచ్చని, కాబట్టి ప్రజలందరూ పాల్గొనాలని కోరారు. రన్నింగ్, జాగింగ్, వాకింగ్ చేసే దారిలో న్యూట్రిషన్ సహకారం కూడా ఉంటుందని తెలిపారు. 3 కిలోమీటర్లు, 5 కిలోమీటర్లు రిజిస్ట్రేషన్ కి రూ.300, 10 కిలోమీటర్లు, 21 కిలోమీటర్లకు రూ.500 రిజిస్ట్రేషన్ ఫీ ఉంటుందని, రిజిస్ట్రేషన్ లింక్ ద్వారా రిజిస్టర్ అవ్వాలని మహేష్ తెలిపారు. ఆరోగ్యం, ఫిట్నెస్ పట్ల ప్రజలలో అవగాహన కల్పించడం కోసమే కరీంనగర్ రన్నర్స్ అండ్ సైక్లిస్ట్స్ అసోసియేషన్ వారు ఈ మారథాన్ నిర్వహించడానికి ముఖ్య కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.గోపి, పోలీస్ కమీషనర్ సుబ్బారాయుడు, కరీంనగర్ పట్టణ మేయర్ సునీల్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మహిపాల్, కరీంనగర్ రన్నర్స్ అండ్ సైక్లిస్ట్ అసోసియేషన్ సభ్యులు గంప వెంకట్, కిరణ్‌కుమార్, పద్మావతి, హేమభట్, స్వప్న, విమల, రవీందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలన సౌలభ్యంతో ప్రజల చెంతకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు



- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్
- పంచాయతీ రాజ్ పర్యవేక్షక ఇంజనీర్ కార్యాలయాన్ని జడ్పి చైర్మన్‌తో కలిసి ప్రారంభించిన రాష్ట్ర మంత్రి కొప్పుల

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పరిపాలన సౌలభ్యం ద్వారా ప్రజల చెంతకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు చేరుతున్నాయని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శనివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పెద్దపల్లి జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన పంచాయతీ రాజ్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ కార్యాలయాన్ని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రజలకు మెరుగైన పరిపాలనను అనేక నూతన పాలసీలను రూపొందించి కట్టుదిట్టంగా అమలు చేయడం జరిగిందని మంత్రి అన్నారు. పరిపాలన సౌలభ్యంలో భాగంగా సిఎం కెసిఆర్ నూతనంగా 23 నూతన జిల్లాలను ఏర్పాటు చేశారని, మొత్తం 33 జిల్లాలతో ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు త్వరగా చేరుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతన జిల్లాలతోపాటు అవసరమైన చోట కొత్త రెవెన్యూ డివిజన్లు, మున్సిపాలిటీలు, మండలాలు ఏర్పాటు చేశామని మంత్రి అన్నారు. పరిపాలన సౌలభ్యం ఫలాలు మన కళ్ల ముందు స్పష్టంగా కనిపిస్తున్నాయని, రాష్ట్రంలో ప్రతి గ్రామంలో, పట్టణాలలో జరిగిన అభివృద్ధే దీనికి నిదర్శనమని అన్నారు. పంచాయతీ రాజ్ శాఖలో నూతనంగా పర్యవేక్షక ఇంజనీర్ కార్యాలయాన్ని ప్రారంభించడం వల్ల పెద్దపల్లి జిల్లాలో ఇంజనీరింగ్ శాఖకు సంబంధించిన పనులు మరింత పర్యవేక్షణ చేసి త్వరితగతిన పూర్తయ్యే అవకాశం ఉందని, పర్యవేక్షక ఇంజనీర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ ఇంజనీర్‌ను నియమించామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ గిరీష్ బాబు, డివిజనల్ అకౌంట్ అధికారి బ్రహ్మానంద రెడ్డి, డిప్యూటీ ఈఈలు శంకరయ్య, దేవేందర్, జనార్దన్, అసిస్టెంట్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

# బిఆర్ఎస్‌లో చేరనున్న ఐఎన్‌టియుసి నేత బాబర్ ?



**గోదావరిఖని, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎన్టీపీసీ గుర్తింపు సంఘం వేజ్‌బోర్డు సభ్యుడు, సీనియర్ ఐఎన్‌టియుసి నాయకుడు బాబర్ సలీం పాషా బిఆర్ఎస్‌లో చేరేందుకు రంగం సిద్ధమవుతుంది. శనివారం నాడు ఆయన హైదరాబాద్‌లోని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ బాబర్‌కు శాలువా కప్పి సత్కరించారు. ఈ సంఘటన రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ప్రధాన చర్చనీయాంశంగా మారింది. గత రెండు నెలల నుంచి బాబర్ సలీం పాషా బిఆర్ఎస్‌లో చేరుతున్నారనే వార్తకు ఆయన మంత్రిని కలవడం మరింత బలపరుస్తుంది. కాగా ఈ విషయమై బాబర్ సలీం పాషా మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ముస్లిం కబరస్తాన్ స్థలం విషయంలో మంత్రిని కలవడం జరిగిందని తెలిపారు. బిఆర్ఎస్‌లో చేరే విషయంను కూడా స్వాగతిస్తున్నట్లే మరోమాట అన్నారు. మొత్తం మీద బాబర్ సలీం పాషా బిఆర్ఎస్‌లో చేరడం ఖరారు అయినట్లుగా పలు రాజకీయ పార్టీల నాయకులు భావిస్తున్నారు.

# అంగన్‌వాడీ టీచర్స్, అయాలకు 26వేల వేతనం ఇవ్వాలిః సీఐటీయు

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 9ః*

అంగన్‌వాడీ సెంటర్ ఏర్పడి 48 సంవత్సరాలు గడుస్తున్నా అంగన్ వాడీ టీచర్స్, అయాలకు చారెడు జీతం ఇచ్చి బారేడు కష్టం చేయించుకుంటున్నారని వెంటనే వీరికి కనీస వేతనం 26వేలు నిర్ణయించి అమలు చేయాలని సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యాక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హాలియాలో నిర్వహించిన అంగన్‌వాడీ టీచర్స్ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ పెరిగిన నిత్యావసరాల ధరలు అకాశాన్ని అంటుతుంటే అంగన్‌వాడీ టీచర్స్, అయాలకు చాలీ చాలనీ వేతనాలు ఇచ్చి ఎట్టి చేయించుకుంటున్నారన్నారు. టీచర్లు, అయాలు హక్కుల కోసం ఉద్యమించడానికి సిద్ధమవుతుంటే పాలకులు, ప్రభుత్వ అధికారులు నిర్బాంధాలు ప్రయోగిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. తోణమే అంగన్‌వాడీ టీచర్లు, అయాలను రెగ్యులర్ చేయాలని, ఈనెల 11 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ టీచర్స్, అయాలు నిరవధిక సమ్మెలోకి



వెళ్తున్నారని దీనికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమలో సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదులు, తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు అంబటి మనెమ్మ, సుణమ్మ, రాజేశ్వరీ, పద్మలత, వజ్రమ్మ, విజయ, కృష్ణవేణి, సైదమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుని తక్షణమే రిలీజ్ చేయాలిః ముఖ్వా అరుణ్‌కుమార్

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 9ః*

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుని తక్షణమే రిలీజ్ చేయాలని సాగర్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ముఖ్వా అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం హాలియాలో టీడీపీ అధ్వర్యంలో ఏపీ ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఏపీలో టీడీపీకి వస్తున్న అదరనన, ప్రజాస్పందనను చూసి తట్టుకోలేక కుట్రపూరితంగా జగన్ అధికార బలంతో చంద్రబాబుని అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి తప్పుడు కేసులతో టీడీపీ నాయకులను, కార్యకర్తలను భయపెట్టలేవని, నీవు ఎంత అరాచకం సృష్టిస్తే అంతకంటే ఎక్కువగా ప్రతిచర్య ఉంటుందని హెచ్చరించారు. వెంటనే చంద్రబాబును రిలీజ్ చేయాలన్నారు. కార్యక్రమంలో నిడమనూరు, తిరుమలగిరి, సాగర్, త్రిపురారం మండల పార్టీ అద్యక్షలు మందా తిరుపతయ్య, సుబ్బ బలరాంరెడ్డి, పాతనబోయిన సైదయ్య, దాసరి



సైదులు, కంచర్ల వెంకన్న, కర్ణె రమణారెడ్డి, దాసరి శ్రీను, వేముల రామస్వామి, ముజ్జ రవి, మట్టపల్లి ముత్తారెడ్డి, బోదాస్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించాలి

*మాడ్గులపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*

దేశవ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ శనివారం మాడ్గులపల్లి మండల కేంద్రంలో సిపిఐఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసర వస్తువుల ధరలు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తుందన్నారు. ఎన్నికలకు ముందు నల్లధనం రద్దు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రతి సామాన్యుని ఖాతాలో 15లక్షల రూపాయలు వేస్తానని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన బిజెపి ఎన్నికల వాగ్ధానాలు మరిచి నిరుద్యోగుల పొట్టగొట్టి సామాన్య ప్రజల మీద పన్నుల భారం వేస్తూ ప్రభుత్వ సంస్థలన్నింటినీ



ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టి ప్రజాధనాన్ని లూటీచేసిందన్నారు. సనాతన ధర్మం గురించి మాట్లాడిన వారి తలలకు ఎక్స్‌గ్రేషియో ఇస్తానని కొందరు మాట్లాడితే వారిని ఖండించే పరిస్థితి బిజెపికి లేనటువంటి పరిస్థితిలో ఉందన్నారు. మణిపూర్-నాగ్‌పూర్‌లలో హింస ఆగదు కానీ దేశంలో జి-20 దేశాల సమావేశానికి అధ్యక్షత వహిస్తున్నటువంటి బిజెపి ప్రభుత్వం గోడలకు పరదాలు గట్టి, ప్రజల స్థితిగతులనూ దాచి జి-20 సమావేశం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం బిసి బంధు, దళిత బంధు పేర్లతో అన్ని బంధులు బిఆర్ఎస్ కార్యకర్తల్లో బంధు పథకాల్లో తయారు చేస్తుం దన్నారు. చివరికి గృహలక్ష్మీ పథకం కూడా బిఆర్ఎస్ నాయ కుల, కార్య కర్తలకు, బంధువులకు మాత్రమే పరిస్థితి కల్పించడం జరిగిందని ఇప్పటికైనా క్షేత్ర స్థాయిలో పరిశీలించి నిజమైన అర్హులకి ప్రభుత్వ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కట్టా వెంకట్‌రెడ్డి, తంగెళ్ల నాగమణి, రైతు సంఘం మండల కార్యదర్శి దేవిరెడ్డి మల్లారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వెంకటయ్య, సిఐటియు మండల కన్వీనర్ పరశురాములు, యాదయ్య, శ్రీను, రవి, సైదిరెడ్డి, బిక్షం, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్‌ఆర్‌సి బలోపేతానికి కృషి చేయాలి

*కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*




జాతీయ మానవ హక్కుల విభాగం బలోపేతానికి కృషి చేయాలని ఎన్‌హెచ్‌ఆర్‌సి జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గౌస్ పాషా అన్నారు. శనివారం మండలంలోని కొల్‌ముంతల్‌పహాడ్ గ్రామంలోని జనప్రియ గార్డెన్‌లో ఎన్‌హెచ్‌ఆర్‌సి విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఎన్‌హెచ్‌ఆర్‌సిని విస్తృతపరుస్తూ మానవ హక్కులకు భంగం కలిగితే వాటి పరిష్కారం కోసం పనిచేస్తుందన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో ఏడు మండలాల పరిధిలో 40 సభ్యత్వం కలిగి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శిగా పదోన్నతి పొందిన తడకమళ్ల బిక్షమయ్య, దేవరకొండ నియోజక వర్గం అధ్యక్షులుగా ముసిని అంజన్‌లకు నియామకపత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఆర్‌సి మండల అధ్యక్షుడు పెద్దిశెట్టి సత్యనారాయణ, జిల్లా లీగల్ అడ్వైజర్ నాగిళ్ల జున్నిద్దయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు గంజి యాదమ్మ, ఎండి అరీఫ్, నరేష్, అల్తాఫ్, మొయినోద్దీన్, గార్లపాటి శ్రీను, ఆంజనేయులు, సైదులు, నరేష్ పాల్గొన్నారు.

# ఆద్యాత్మిక చింతనను ప్రతీఒక్కరూ అలవాటు చేసుకోవాలి;

**ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



*రామన్నపేట, సెప్టెంబరు9 ప్రభాతవార్త*

ప్రస్తుత సమాజంలో ప్రతీ ఒక్కరూ దైవ చింతనను అలవర్చుకోవాలని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. మండలంలోని మునిపంపుల గ్రామంలోని మునీశ్వరుని గుట్టపై జరుగుతున్న జాతరను పురస్కరించుకుని వారు శనివారం విచ్చేసి దేవతామూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి జ్యోతి, టీఆరెస్ మండల ప్రదాన కార్యదర్శి పోషబోయిన మల్లేషం, సర్పంచి యాదాసు కవితాయాదయ్య, పల్లివాడ సర్పంచి కడమంచి సంద్యాస్వామి, ఎం.పి.టీ.సిలు గాదె పారిజాత, గొరిగె నర్సింహ, ఎం.డి ఆమేర్, నాయకులు నీల దయాకర్, పోతరాజు సాయి, మామిళ్ళ అశోక్, కూనూరు రవి, కట్ట యాదయ్య, ఉడుతల శ్రీనివాస్, మామిళ్ళ కుమార్ పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR**
**O.S. No. 66 of 2022**

**Between:**
Denchanala Ravindra Chary
... **Plaintiff**
**AND**
Madhavaram Subodh & others
...**Defendants**

To
Madhavaram Subodh, S/o. Late M.Ram Chandra Chary, Aged about 38 years, Occ: Employee, R/o. Flat No.309, Kony Apts, Gundula Pochampally, R.R.District., Presently residing at H.No.3-12-93/154, Janapriya Enclave, Mansoorabad, Saroornagar, Ranga Reddy District.
... **Defendant No.1**

**NOTICE**


Please take Notice, that the above case is filed by the plaintiff against the Defendants and the suit for Declaration & Correction of name vide O.S.No. 66 of 2022 in respect of the suit schedule of property i.e All that the Plot No.56, admeasuring 167 Sq.yards or 139.63 Sq. mtrs., in Sy.No.40, 41, 41/AA, 41 and 42/AA, situated at Turykamzal Village, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District and bounded by: North : Plot No.55, South : Plot No.57, East : 30 ft wide Road, West : Plot No.65 and the same stands posted to 13.09.2023 for your appearance either by you personally or through your counsel on the above said date before Hon'ble VII Junior Civil Judge, R.R.District, at Hayathnagar and otherwise the case will be decided as per law. Hence this Notice.

**[By Order of the Court]**
**D.NAGESWARI**
Advocate,
# H.No.5-5-934/1,
Agamaiah Nagar Colony,
Chinthalkunta, L.B.Nagar
R.R.District-500074
**Ph:9849664378**


# మిర్యాలగూడ అసెంబ్లీ బిజెపి టికెట్ కోసం పల్నాటి వెంకటరెడ్డి దరఖాస్తు

*మాడ్గులపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*

త్వరలో జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మిర్యాలగూడ నియోజకవర్గ ఎంఎల్ఏగా పోటీచేసే అవకాశం కల్పించాలని మాడ్గులపల్లి మండలం గుర్రప్పగూడెం గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు, పివిఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ భారతీయ జనతా పార్టీ నాయకులు డాక్టర్ పల్నాటి వెంకటరెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు సంపూర్ణ సహకారంతో డాక్టర్ పల్నాటి వెంకట్‌రెడ్డి శనివారం హైదరాబాద్ నాంపల్లిలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మిర్యాలగూడ అసెంబ్లీ స్థానానికి బిజెపి తరపున ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీచేసే అవకాశం కల్పించాలని దరఖాస్తు చేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ అసెంబ్లీకి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీచేసేందుకు దరఖాస్తు చేసుకున్న సందర్భంగా సంఘీభావం తెలిపిన బిజెపి మిర్యాలగూడ నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు త్రపి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# రాజీ మార్గమే రాజమార్గం

*కోదాడ టౌన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*

సుదీర్ఘకాలం పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకునేందుకు రాజీ మార్గమే రాజ మార్గమని కోదాడ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. శ్యామ్‌సుందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె. భవ్యలు అన్నారు. జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా శనివారం కోదాడ కోర్టులో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కక్షిదారులు తమ విభేదాలను వీడి కేసులను రాజీ చేసుకోవడం వలన గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొంటుందన్నారు. లోక్ అదాలత్‌లో కేసులను రాజీ చేసుకోవడం వలన కక్షిదారులకు సమయం, ధనం ఆదా అవుతాయన్నారు. లోక్‌అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అని, దానిపై అప్పీల్ లేదని తెలిపారు. ఈ సందర్భంగా 4079 సివిల్, క్రిమినల్, బ్యాంకు, ఇతర కేసులను పరిష్కరించారు. ఈ



కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సాధు శరత్‌బాబు, సీనియర్ న్యాయవాదులు తమ్మినేని హనుమంతరావు, ముల్కా వెంకటరెడ్డి, లోక్‌అదాలత్ బెంచ్ మెంబర్లు కోడూరు వెంకటేశ్వరరావు, వెంకటచలం, ధనలక్ష్మి, జానీపాషా, కోర్టు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# కెసిఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

*నడిగూడెం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*



సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలల్లో పనిచేసే కాంట్రాక్టు ఉపాధ్యాయుల సర్వీస్‌ను క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు ఆర్డర్స్ ఇవ్వడం పట్ల శనివారం స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు ముఖ్యమంత్రి కెసిఆర్ ఫ్లెక్సీ కి క్షీరాబిషేకం నిర్వహించారు. గత రెండు దశాబ్దాలుగా కాంట్రాక్టు పద్ధతిలో విలువైన సేవలందిస్తున్న వారు పేర్కొన్నారు. పోస్టులను మంజూరు చేస్తూ క్రమబద్ధీకరణ ఉత్తర్వులు ఇవ వ్వడం హర్షణీయమన్నారు. ప్రభుత్వానికి రుణ పడి ఉంటామన్నారు. రాష్ట్రంలో 575 మంది కాంట్రాక్టు ఉపాధ్యాయుల సర్వీస్ క్రమబద్ధీకరణ జరగడంతో వారి కుటుంబాల్లో వెలుగులు నిండాయన్నారు. మరింత ఉత్సాహంగా పనిచేసి విద్యార్థుల సంక్షేమానికి, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శెట్టి రజిని, మాణిక్యమ్మ, సాయమ్మ, సుజాత, సునీత, రాజ్యలక్ష్మి, సిహెచ్. నాగరాజు, విజయలక్ష్మి, రాజేశ్వరి, అఫ్జలున్నీసా తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ పోస్టుకు ధరఖాస్తులు చేసుకోవాలి

*నడిగూడెం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో ఇంగ్లీష్ జూనియర్ లెక్చరర్ పోస్టు ఖాళీగా ఉన్నందున అర్హులైన వారు ఈ నెల 11 వరకు ధరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి తెలిపారు. మహిళలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. తాత్కాలిక పద్ధతిలో ఈ పోస్టును భర్తీ చేయనున్నట్లు తెలిపారు. నెలకు వేతనం రూ. 24,500 ఇవ్వనున్నారు. సంబంధిత సబ్జెక్టులో పోస్టు గ్రాడ్యుయేషన్, బిఇడి పూర్తి చేసి ఉ ండాలన్నారు. ఈ నెల 11న విద్యార్హతలకు సంబంధించి జీరాక్స్ ధృవపత్రాలను కళాశాల కార్యాలయంలో అందజేయాలన్నారు. అదే రోజు డెమో నిర్వహించి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. వివరాలకు ఫోన్ నెంబర్ 97045 50274ను సంప్రదించాలన్నారు.

# బిజెపి అభ్యర్థిత్వానికి ధరఖాస్తు

*కోదాడ టౌన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*



కోదాడ నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థితా ్వన్ని కోరుతూ రాష్ట్ర బిజెపి కార్యాలయం నందు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య శనివారం ధరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 ఏండ్లుగా పార్టీలో వివిధ పదవుల్లో ఉంటూ నిత్యం పార్టీ కోసం అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తూ ఉన్నానని, పార్టీ ఆదేశిస్తే కోదాడ నియోజకవర్గం నుండి పోటీ చేస్తానని పార్టీ బలోపేతం కోసం, ప్రజా సమస్యల పరిష్కార ం కోసం కృషి చేస్తానన్నారు.

# చంద్రబాబు నాయుడు అరెస్టు అప్రజాస్వామికం

*కోదాడ రూరల్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబునాయుడుపై ఏపీ ప్రభుత్వం కక్షపూరితంగా కేసులు పెట్టి అరెస్టు చేయడం అప్రజాస్వామికమని టిడిపి నాయకులు అన్నారు. శనివారం పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్డులో టిడిపి శ్రేణులు ధర్నా నిర్వహించి మాటా ్లడారు. ఏపీలో వైస్ జగన్ పాలన పరాకాష్టకు చేరిందని, ప్రజలకు ఏమీ చేయలేక ప్రజా సమస్యలపై పోరాడుతున్న ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సైకోలా వ్యవహరిస్తున్నారని, అరెస్టులతో టిడిపి కార్యకర్తలు ఎవరూ భయపడరని సుదీర్ఘ కాలం రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబును అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు తొండపు సతీష్, నంబూరి సూర్యం, ఉన్నం హనుమంతరావు, చాపల శ్రీను, పిట్టల శోభన్‌బాబు, ఉప్పగండ్ల శ్రీనివాసరావు, కొండా సోమయ్యగౌడ్, రేవంత్‌రెడ్డి, ముంద్రా రవి, ఏటుకూరి సురేష్, కొత్త రాంబాబు, గుళ్లపల్లి రమేష్, కోదాటి గురవయ్య, గుంటుపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గుంటి పిచ్చయ్యకు ఘన సన్మానం

*మునగాల, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*



తెలంగాణ మాండలిక కవి, ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మండల పరిధిలోని నర్సింహాపురంలో రంగస్థల కళాకారులు గుంటి పిచ్చయ్య ను సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ యాసను, మాండలిక భాషను దేశవ్యాప్తంగా తీసుకెళ్లి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన ప్రజాకవి కాళోజి నారాయణరావును స్మరించుకుంటూ రంగ స్థల కళాకారుడు గుంటి పిచ్చయ్యను సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చెరుపల్లి నాగేశ్వరరావు, అయినాల వాసు, అల్లి వెంకటేశ్వర్లు, షేక్ లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన చిరుమర్తి

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*

తన వ్యక్తిగత ఫోటోగ్రాఫర్ కన్నెబోయిన మల్లేశ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య. శనివారం తన క్యాంపు కార్యాలయంలో మల్లేష్ కు శాఉలవా కప్పి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ , యువజన మండల శాఖ అధ్యక్షుడు పులెంలం వెంకట్, గుండె రవి, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

*నడిగూడెం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కాగితరామచంద్రాపురం సమీపాన చోటుచేసుకుంది. ఎస్ఐ ఎం. ఏడుకొండలు కథనం ప్రకారం సంఘటనా పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కాగితరామచంద్రాపురం గ్రామానికి చెందిన నీలకంఠం సతీష్(33) ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ప్రమాదవశాత్తు టైర్ పగిలి వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కన చెట్టును ఢీకొట్టింది. దీంతో సతీష్ తల, చేతులకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి భార్య సునీత శనివారం స్టేషన్‌లో ఫిర్యాధు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ప్రజల వాటర్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 9:*



అనుముల మండలం నాయుడుపాలెం గ్రామంలో శనివారం గ్రామ ప్రజలు ఉమ్మడిగా ఐకమత్యంతో శ్రీ పబ్బతి అంజనేయస్వామి వాటర్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా గ్రామ పెద్దలు మాట్లా డుతూ గ్రా ప్రజలకు ఉచితంగా శుద్ధి చేసిన మంచినీరు అందించేందుకు గ్రామానికి చెందిన ఉద్యోగులు, గ్రామ రైతులు, అన్ని వర్గాల ప్రజలు ఐకమత్యంతో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి తమకు తోచిన విధంగా అర్థికంగా చేయూతనిచ్చి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ముడావత్ లక్ష్మణ్‌నాయక్, ముడావత్ జగన్‌బాబు, కందుల మదన్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి, మేగావత్ మంగ్యా, మందా సైదులురావుగౌతమ్, మెగావత్ లోక్‌నాథ్, రమావత్ సర్థార్, బాణావత్ దీప్లా, రమావత్ గోపి, పాండు, పీఈటీ మంగు, కందుల రాజేందర్‌రెడ్డి, లాలు, జంపా సైదులు, కటకం శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించండి

## ...సుమన్‌నాయక్

*చింతపల్లి,9సెప్టెంబర్,ప్రభాతవార్త:*



దేవరకొండ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరుతూ చింతపల్లి మండలంలోని బోటిమీది తండాకు చెందిన బిజెపి ఎస్టీ సెల్ అసెంబ్లీ కన్వీనర్ నేనావత్ సుమన్ నాయక్ శనివారం హైద్రాబాద్‌లోని బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి ధరఖాస్తు అందించారు. ఈ సందర్భంగా సుమన్ నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని అన్నారు. తనకు అవకాశం కల్పిస్తే నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తానని తెలిపారు. ఆర్ఎస్ఎస్‌తో కూడా తనకు అనుబంధం ఉందని తెలిపారు.

# 11నుంచి అంగన్వాడీల సమ్మె
# జిల్లాలో మూతపడనున్న అంగన్వాడీ కేంద్రాలు

## ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించాలి

### ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి

*కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్‌ల సర్వీస్ క్రమబద్ధీకరించాలని కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ప్రధాన డిమాండ్లతోపాటు 19రకాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రంలో ఎఐటియుసి-సిఐటియు జెఎసిగా ఏర్పడి ప్రభుత్వంకు ఈనెల సమ్మెనోటీస్ ఇచ్చినా ప్రభుత్వం నుంచి స్పందన రాలేదు. ఈనేపథ్యంలో ఈనెల 11 నుంచి అంగన్వాడీలు సమ్మెబాట పట్టనున్నారని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం కొండమల్లేపల్లిలో జరిగిన అంగన్వాడీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 60వేల మంది అంగన్వాడీలు ఉన్నారు. 11 నుంచి సమ్మెబాట పడుతున్నారు. సమ్మె నేపథ్యంలో ఐసిడిఎస్ కమిషనర్ భారతి హోలీకేరి సమ్మెలోకి వెళ్లకుండా అంగన్వాడీలపై ఒత్తిడితెస్తూ జిల్లాలో పిడిలను సిడిపిఓల నుంచి ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కారం చూపకుండా సమ్మె విచ్ఛిన్నం చెయ్యాలనుకోవడం తగదని అన్నారు. గత 48ఏళ్లుగా ఐసిడిఎస్‌లో గౌరవ వేతనం పేరుతో వెట్టిచాకిరి చేపిస్తూ మహిళల శ్రమ దోపిడీ పాలకులు చేస్తున్నారని అన్నారు. భద్రతలేని బ్రతుకులు చాలీచాలని వేతనంతో ఇంకా ఎన్ని ఏళ్లు పనిచేయాలని ఆవేదన చెందుతున్నారని తక్షణమే ప్రభుత్వం చర్చలు జరిపి హామీలు అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. సిఐటియు డివిజన్ కార్యదర్శి నల్ల వెంకటయ్య మాట్లాడుతూ 11న జరిగే సమ్మెలో టీచర్లు, ఆయాలు, మినీ టీచర్లు, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కోట్ల శోభ ప్రాజెక్టు నాయకులు విజయ, పద్మ, జ్యోతి, అంజలి, విజయలక్ష్మి, రజిత, జయంతి, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### జడ్‌పిటిసి సలహాదారుడు పసునూరి యుగేంధర్ రెడ్డి

*కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*

సిసిరోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని జడ్‌పిటిసి సలహాదారుడు పసునూరి యుగేంధర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చింతకుంట్ల గ్రామంలోని 1వ వార్డులో ఎస్‌డిఎఫ్ నిధులు రూ.20లక్షలతో నిర్మాణం చేపడుతున్న సిసి రోడ్డుపనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నాయకత్వంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రతి గ్రామ పంచాయితీలో పల్లె ప్రగతిలో డంపింగ్ యార్డ్, పల్లె ప్రగతి వనాలు, స్మశాన వాటికలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణంతో గ్రామాలు పట్టణాలకు దీటుగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. గ్రామాల్లో చేపడుతున్న సిసి రోడ్లనిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలతో నిర్మిస్తే కొన్ని సంవత్సరాల వరకు ఇబ్బందులుండవని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పంది రుద్రమ్మశ్రీను, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బచ్చనమోని ఇద్దయ్య, పంది రాములు, ప ంది వెంకులు, శవ్వశ్రీను, కావంటి వెంకటేశ్, పంగ శంకర్, రామకృష్ణ, ఆంజనేయులు, హరికృష్ణ, పి.శ్రీను, మహేష్, కె.శ్రీను, యాదయ్య, బీమానాయక్, శంకర్, సైదులు, అంబయ్య, చంద్రయ్య, డి.కొండల్, పి.వెంకటయ్య, అశోక్, కిరణ్, లాలు, చంద్రయ్య, శ్రీరాములు, వెంకటయ్య పాల్గొన్నారు.

## పాదయాత్రకు జడ్పీటిసి బలరామ్ సంఘీభావం

*కట్టంగూర్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*



బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ముడోసారి కావాలని కోరుతూ భద్రాచలం నుంచి హైద్రాబాద్‌కు పాదయాత్ర చేపట్టిన అల్లం రామారావు శనివారం కట్టంగూర్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా కట్టంగూర్‌లో జడ్పీటిసి తరాల బలరామ్, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జడ్పీటిసి బలరామ్ పాదయాత్ర చేపట్టిన రామారావును శాలువాతో సన్మానించి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రామారావు మాటాడుతూ సిఎం కెసిఆర్ మారోమారు ముఖ్యమంత్రి కావాలని తాను ఈపాదయాత్రను చేపట్టానని, సిఎం కెసిఆర్ విలాంగులకు ప్రవేశ పెట్టిన రూ.4వేల పెన్షన్‌తో వేయి కుటుంబాలు బాగుపడుతున్నాయన్నారు. పేదల పాలిట దేవుడు సిఎం కెసిఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి బలరామ్‌తోపాటు పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, నాయకులు గాదెపాక కన్నయ్య, చిగుళ్ల సైదులు, కటికం శ్రీను, గోగు బాలసైదులు ఉన్నారు.

## బోనాలు మన సంస్కృతి సంప్రదాలయాలకు ప్రతీకలు

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*




తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించుకునే బోనాల జాతర మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలు, సామాజిక ఐక్యతకు చిహ్నాలు అని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో యాదవుల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలలో ఆయన పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కొప్పు శ్రవణ్, పుల్లెంల మహేశ్, వడ్డెగోని నర్సింహ్మా, పుల్లెంల వెంకట్, పుల్లెంల శ్రీను, కొప్పు అంజన్ కుమార్, పుల్లెంల కృష్ణ తదితరులు ,బోనాలతో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎస్‌సీసెల్ . మండలాధ్యక్షుడిగా కాంతయ్య

*పెద్దవూర, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:*

మండలంలోని బట్టుగూడెం గ్రామానికి చెందిన పొట్టేపాకు కాంతయ్యను ఎస్‌సీసెల్ మండలాధ్యక్షుడిగా నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కుందూరు జానారెడ్డి, పిసిసి డిలిగేట్ మెంబర్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డిలు ఎన్నిక చేసి వారి చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంతయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కూన్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, నక్క రమాంజిరెడ్డి, యూత్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఐతగోని సతీష్‌గౌడ్, టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ తుడుం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రజలను చైతన్య పరిచిన ప్రజాకవి కాళోజీ

*కట్టంగూర్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*



పుట్టుక నీది...చావు నీది...బతుకంతా దేశానిదే...అంటూ తెలంగాణ యాసలో ప్రజలను చైతన్య పరిచిన ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు అని ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ చింతమల్ల చలపతి పేర్కొన్నారు. శనివారం మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో కాళోజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కాళోజి చిత్రపటానికి ఆయన పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం చలపతి మాట్లాడుతూ తెలంగాణ భాషా దినోత్సవాన్ని కాళోజీ జయంతిగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ భాషకు,సాహిత్యానికి ప్రజాకవి కాళోజీ నారాయణరావు చేసిన సేవలు మరువలేనివని, కాళోజీ రచనలను మననం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్లు గోవింద్, లక్ష్మణ్, రెడ్డిపల్లి సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ చైర్మన్ పరామర్శ

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*



మండలంలోని నక్కలపల్లి ఆవాస గ్రామమైన సబ్బిడిగూడెం గ్రామానికి చెందిన అక్కెనపల్లి వెంకట నర్సయ్య అకాల మరణం చెందగా నల్లగొండ జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి వెంకటనర్సు మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈద మాధవి నర్సింహ్మా, ఎంపిటిసి కనుకు అంజయ్య, ఉప సర్పంచ్ శ్రీపతి సైదులు, బిఆర్ఎస్ నాయకులు వరికుప్పల వెంకన్న, గద్దపాటి సైదులు, డెంకల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ అభివృద్ధికి కృషి: చైర్మన్

*వలిగొండ ప్రభాతవార్త :*



వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానని, నూతనంగా నియమితులైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో తొలిసారిగా ఆయన నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లా మంత్రి జగదీశ్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డిల సహకారంతో మార్కెట్ అభివృద్ధికి కావాల్సిన నిధులు సమకూర్చుకొని మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కంభంపాటి శ్రీనివాస్ గౌడ్, బోళ్ల లలితా శ్రీనివాస్, సూర్యకంటి వెంకట్‌రెడ్డి, మర్రి వెంకటేశం, వడిచెర్ల మల్లేషం, మధు గౌడ్, కందుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో పేదల కష్టాలను తీర్చే నాయకుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

తిప్పర్తి, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త: ఆపదలో పేదల కష్టాలు తీర్చే ఏకైక నాయకుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అని తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జుకూరి రమేష్, బద్దం సుధీర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా చేసే ఊపిరిగా పేదల సంక్షేమమే లక్ష్యంగా ఆయన వెళ్తున్న అడుగులు ఎన్నో కుటుంబాలు వెలుగులు నింపాయని సవాలనే సోపానాలుగా మలుచుకుంటూ ముందుకు సాగుతున్న మన బడుగు బలహీనవర్గాలకు ఆశీర్వాదంగా మారాలని సాయం అని ఎవరు అడిగినా కష్టంలో ఉన్నది ఎవరైనా క్షణంలో ఆలోచించి ఆర్థికంగా సాయం చేసి అండగా ఉంటారని వారు అన్నారు. ఇటీవల మండలంలో వాళ్ళకుటుంబాలు ఇబ్బందులు ఉన్నాయని ఎంపి దృష్టికి తీసుకుపోవడంతో ఆకుటుంబాలకు అండగా ఉన్నానంటు మండలంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో సిల్కార్మియగూడానికి చెందిన పోకల జానయ్య కుటుంబానికి రూ.50వేలు అంద జేశారు. అదేవిధంగా తిప్పర్తి మండల కేంద్రానికి చెందిన పేద ముస్లిం కుటుంబానికి వివాహానికి రూ.20వేలు అందజేశారు. అదేవిధంగా మండలం లో ఇండ్లూరు గ్రామానికి చెందిన వడ్డపాక రాములమ్మ, మామిడి లింగయ్య, లవు లింగయ్య కుటుంబాలకు వేల చొప్పున అందజేశారు. అదే విధంగా మండలంలో బుక్కెదు పజ్జూరు గ్రామానికి చెందిన జంజిరాల అందాలుకు రూ.20 వేలు అదేవిధంగా మండలంలో రాజుపేట గ్రామంలో చంద్రయ్య కుటుంబానికి రూ.20వేలు అంద జేసినట్లు తెలిపారు. ఈకార్య క్రమంలో తిప్పర్తి ఎంపిటిసి 1 పల్లె ఎల్లయ్య, రాజుపేట ఎంపిటిసి బత్తినిమట్టయ్య గౌడ్, పల్లపు వెంకన్న, దొంతినేని నాగేశ్వర్‌రావు, ఏపూరి ఆనందు, మాతంగి శోభన్, వివిధ గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వైఎస్ జగన్ దిష్టిబొమ్మ దగ్ధం

నల్లగొండటౌన్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కి నిరసనగా నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గ ఇంఛార్జ్ ఎల్.వి.యాదవ్‌జిల్లా కేంద్రంలో శనివారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ పార్లమెంట్ అధ్యక్షులు కసిరెడ్డి శేఖర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై కక్ష సాధింపుగా కేసులు పెట్టి అన్యాయంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. 40 సంవత్సరాలుగా తెలుగు ప్రజలకు నిస్వార్థంగా సేవ చేసిన వ్యక్తిపై తప్పుడు కేసులు బనాయించి రాక్షసానందం పొందుతున్న సైకో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నీవు చేస్తున్న పనులు చూసి తెలుగు ప్రజలు బుద్ది చెప్పే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. తెలుగుదేశం పార్టీకి వస్తున్న ఆదరణ, సభలకు వస్తున్న ప్రజా స్పందన తట్టుకోలేక తనకు పుట్టగతులుండవని భావించి కుట్రపూరితంగా అధికార బలంతో వైఎస్.జగన్ చంద్రబాబునాయుడుని అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కేంద్రం జోక్యం చేసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అరాచకాలపై విచారణ జరిపి జగన్ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ప్రజలలోకి తీసుకు వెళ్లి జగన్‌ను గద్దె దించే వరకు పోరాడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధికార ప్రతినిధి కూరెళ్ల విజయ్‌కుమార్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి ఆకునూరి సత్యనారాయణ, పార్లమెంట్ కార్యదర్శి సిద్దిక్, నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి బక్కతోళ్ల ఇస్తారి, రాష్ట్ర టిఎన్‌టియుసి కార్యదర్శి రఫీక్,తేలు రవి, గోగుల నాగరాజు, మహేశ్వరం గోపాల్, నాయకులు మనమా మనోహర్, వీర్ల వరమేష్‌యాదవ్, గంగాధర్, నవ్వరాజ్, కంచనపల్లి క్రాంతి, బాలరాజు, తులం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ వార్త

# నేడు తిప్పర్తికి కోమటిరెడ్డి రాక

తిప్పర్తి, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త: తిప్పర్తి మండల కేంద్రంలోని తిప్పలమ్మగూడెంలో ఆదివారం ప్రతి సంవత్సరం ఎంతో వైభవంగా జరిగే (తిప్పలమ్మ), త్రిపుర సుందరి దేవి మహోత్సవ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు పిసిసిస్టార్ క్యాంపెయిన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి త్రిపుర సుందరి దేవి మహోత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొని అనంతరం మండలంలో ఉన్న పలు కార్యక్రమంలో పాల్గొంటారని తిప్పర్తి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బద్దం సుధీర్, తిప్పర్తి పల్లె ఎల్లయ్య, ఎంపిటిసి 2 బద్దం రమాదేవి,బత్తిని మట్టయ్య గౌడ్‌లు తెలిపారు.



# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

దైవ చింతనతో మానసిక ప్రశాంతత

దేవరకొండ ఎమ్మెల్యే, బిఆర్ఎస్‌పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రవీంద్రకుమార్

డిండి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



ప్రతిఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ పేర్కొన్నారు. శనివారం డిండి మండలం నగారాదుబ్బ తాండలో హనుమాన్,సేవాలాల్ దేవాలయాల నిర్మాణానికి ఎమ్మెల్యే రవీంద్రకుమార్ శంకుస్థాపన చేశారు. అనంతరం పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రజలు అందరు సుఖసంతోషాలతో ఉండాలన్నారు.దేవాలయాల అభివృద్ధి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్ రావు,పిఎసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,రమావత్ మోహన్ కృష్ణ,సుధీర్ చక్రవర్తి,గొడుగు వెంకటయ్య,చందర్ పాల్గొన్నారు.

# జమియత్ ఉలేమా మహాసభకు ఏర్పాట్లు పూర్తి

– జమియత్ ఉలేమా తెలంగాణ ప్రధాన కార్యదర్శి హఫీజ్ సాబిర్

నల్లగొండటౌన్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త సెప్టెంబర్ 10 ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి క్లాక్‌టవర్ గ్రౌండ్‌లో జరిగే జమియత్ ఉలేమియా మహాసభకు ఏర్పాట్లు పూర్తయ్యాయని సమగ్రపర్యటనలు కూడా చేశామని జమియత్ ఉలేమా తెలంగాణ ప్రధాన కార్యదర్శి హఫీజ్ సాబిర్ తెలిపారు. శనివారం జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. అన్ని ప్రాంతాల నుంచి మంచి స్పందన లభిస్తుంది. సభకు వేలాదిగా జనం హాజరవుతారని ఖమ్మం, కొత్తగూడెం నుంచి కూడా ఈ సభకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈవెంట్ మైదానాన్ని శుభ్రపరచడం, వాలంటీర్ల నిర్ణయం, రిసెప్షన్, మున్సిపల్ శాఖ, విద్యుత్ అనుమతులతోపాటు వేదిక యొక్క సన్నాహాలను సమీక్షించామని అన్నారు. ఈ మహాసభలలో జమియత్ ఉలేమా హింద్ అధ్యక్షులు మౌలానా సయ్యద్ మహమ్మద్ అసద్ మదని ముఖ్య అతిథిగా హాజరవుతారని అన్నారు. తెలంగాణ ఉలేమా జిల్లా యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులు కూడా పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మౌలానా ఎహసాన్ద్దీన్ ఖాస్మి, అధ్యక్షులు ముఫ్తీ సయ్యద్ సిద్దిక్ అహ్మద్ మజాహిరి ఉపాధ్యక్షుడు జమియత్ ఉలేమా, జిల్లా నల్లగొండ ప్రధాన కార్యదర్శి మౌలానా అక్బర్ ఖాన్, అసదీ, మౌలానా అబ్దుల్, వాహిద్ రషీది, మౌలానా జుబైర్ మహిద్దీన్ మజాహరి, హఫీజ్ అతికుర్ రహ్మాన్ బేగ్, హఫీజ్ ఫుర్ఖాన్ పాల్గొన్నారు.




# సిఎం కెసిఆర్ పాలనలోనే రోడ్లు మహర్దశ

## బిటి రోడ్ల మంజూరు హర్షణీయం

## బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్

కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త సిఎం కెసిఆర్ ప్రజారంజక పాలనలోనే గ్రామాల్లో బిటి రోడ్లకు మహర్దశ వచ్చిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రంలో విలేకరులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని అప్రోచ్ బిటి రోడ్డుకు రూ.80లక్షలు, కేశ్యాతండా నుంచి నాంపల్లి పిడబ్ల్యు రోడ్డునుంచి కొత్తబావి వయా హాంక్యా తండా వరకు రూ.3.2కోట్లు, కొండమల్లేపల్లి మండలంలని సాగర్ పిడబ్ల్యు రోడ్డు పస్నితండా వరకు రూ.1.20కోట్లు, మండలంలోని చింతచెట్టుతండా నుంచి గాజీనగర్ వరకు రూ.1.44కోట్లు బిటి రోడ్లు మంజూరు అయినట్లు దేవరకొండ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ ప్రకటించడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఆయా గ్రామాల నుంచి మండల కేంద్రానికి సరైన రహదారి వసతులు విద్యార్థులు, వాహనదారులు ఆయా రోడ్లపైన ప్రయాణించే చాలా ఇబ్బందులు పడుతున్నారని దీంతో రోడ్ల సమస్యలు పరిష్కరించిన ఎంఎల్ఏ రవీంద్రకుమార్‌కు, సిఎం కెసిఆర్‌కు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు రమావత్ తులసీరాం నాయక్, పంగాలాలయ్య, గోవింద్ నాయక్ పాల్గొన్నారు.



# ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి

నాగార్జునసాగర్, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:



నాగార్జునసాగర్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల కళాశాల ఆధ్వర్యంలో కాళోజి నారాయణరావు జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బిసి గురుకుల ప్రిన్సిపాల్ రజనీకాంత్ కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తెలంగాణ వైతాళికులు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత అన్ని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ ఎమ్మెల్యే టికెట్ కోసం ధరఖాస్తు

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని టికెట్లు ఆశిస్తున్న వారు ధరఖాస్తు చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర కమిటీ ఇటీవల ప్రకటించిన నేపథ్యంలో నకిరేకల్ నియోజకవర్గం నుండి తనకు అవకాశం కల్పించాలని కోరుతూ చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు, విద్యావంతుడు గంజి వివేకానంద హైద్రాబాద్ నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యా లయంలో రాష్ట్ర నాయకుడు దాసరి మల్లేశంను కలిసి శనివారం ధరఖాస్తు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వివేకానంద మాట్లాడుతూ గత ప్రభుత్వాలు నియోజకవర్గాన్ని ఏమీ అభివృద్ధి చేయలేదన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని రానున్న ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు బిజెపిని ఆదరించాలని కోరారు. విద్యావంతుడైన తనకు టికెట్ ఇస్తే నకరేకల్‌లో బిజెపి జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ మైల నరసింహ, మండల



ప్రధాన కార్యదర్శి బొడిగె లక్ష్మయ్యగౌడ్, మాజీ ఉపసర్పంచ్‌లు చెరుకు ప్రవీణ్‌గౌడ్, నర్సింగ్ వెంకటేష్‌గౌడ్, సీనియర్ నాయకులు పాపని వాసుదేవ్, గరిషె నరేష్, సోమగోని నర్సింహ, పెద్దగోని అంజన్‌కుమార్, రాచకొండ నరేష్, మైల పరమేష్, అచ్చిన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి

...పల్లా దేవేందర్‌రెడ్డి

**దేవరకొండ,9సెప్టెంబర్,ప్రభాతవార్త:**

అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం దేవరకొండ పట్టణంలో జరిగిన అంగన్వాడీల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీలకు గ్రాట్యుటీ చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ కింద టీచర్లకు 10లక్షలు, ఆయాలకు 5వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.డిమాండ్‌ల సాధనకు ఈ నెల 11నుంచి సమ్మె చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.అంగన్వాడీ టీచర్లు,ఆయాలు, మినీ టీచర్లు భారీ ఎత్తున సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నల్ల



వెంకటయ్య, బిజిలి లింగయ్య, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటియుసి జిల్లా అధ్యక్షురాలు వనం రాధిక, నాయకులు శాంతాబాయి, జయ, ప్రభావతి, మహిత, జ్యోతి,లావణ్య, స్వప్న,గోపిక, గోవిందమ్మ, రెడ్డిబాయ్, కవిత, పద్మ,సువార్త,కళావతి,శ్రీదేవి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు,వెంకట్, రాములు, మల్లయ్య, పాల్గొన్నారు.

## సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలి: సీపీఎం

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**



ఈ నెల 10 నుండి 17వ తేదీ వరకు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న తెలంగాణ రైతాంగ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ కోరారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలోని నాతి వెంకట రామయ్య అధ్యక్షతన ఆ పార్టీ గ్రామశాఖ సమావేశాన్ని శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిజాం సర్కార్ రాక్షస పాలన నుండి ప్రజలను విముక్తి చేయడం కోసం నాడు కమ్యూనిస్టులు సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారని గుర్తు చేశారు. సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా 10వ తేదీన గుండ్రాంపల్లి, చిట్యాల, వెలిమినేడు, గ్రామాల్లో బహిరంగ ఉంటుందన్నారు. ఈ సభలలో రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆరూరి శ్రీను, మండల నాయకులు నెల్లికంటి నరసింహ, గ్రామ శాఖ కార్యదర్శి పంది నరేష్, నాయకులు ఆరూరి శంభయ్య, మామిడి రాములు, దేశగోని లింగస్వామి, లింగయ్య, సత్తయ్య, సంజీవ, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ మాండలిక భాషా దినోత్సవం

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**




ప్రజాకవిగా మన్ననలను పొందిన కాళోజి నారాయణరావు 109వ జయంతి సందర్భంగా మహాత్మాగాంధి విశ్వవిద్యాలయంలోని తెలుగు శాఖ ఆధ్వర్యంలో "తెలంగాణ మాండలిక భాషా దినోత్సవాన్ని " ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగా శాఖ అధ్యాపకులు డా॥మద్దిరాల సత్తయ నారాయణ రెడ్డి, సి.అనిత కుమారి కాళోజీ ప్రస్థానం, తెలుగు భాష ఉన్నతికి ఆయన చేసిన సేవలను వివరించి ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.తెలంగాణ మాండలికాన్ని తన రచనల్లో చిత్రించిన మహనీయుడు కాళోజీ అని వివరించారు.కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు డా॥సత్యనారాయణ రెడ్డి, అనిత,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్యే టికెట్‌కు ధరఖాస్తు చేసుకున్న నకిరేకంటి మొగులయ్య

**నకిరేకల్, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త :**

బిజెపి నకిరేకల్ ఎమ్మెల్యే టికెట్ కొరకు బిజెపి రాష్ట్ర కార్యాలయంలో శనివారం ధరఖాస్తు చేసుకున్నట్లు నకిరేకంటి మొగులయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మండల వెంకన్న, నాయకులు తాటిపాముల శివకృష్ణ, పొట్లపల్లి నర్సింహ్మా, గొర్రెల శ్రీను, కొరివి శంకర్, యానాల శ్రీనివాస్‌రెడ్డి, పల్స శ్రీను, రాచకొండ గోపి, మాదూరి ప్రబాకర్, గుడుగుంట్ల సాయన్న, జిల్లా డాకయ్య, నకిరేకంటి సుదర్శన్, ఈటెల మల్లికార్జున్, గోశిక వెంకటేష్, పులకరం శంకర్, సంజీవరెడ్డి, పుట్ట వెంకన్న, వాసుదేవ్ తదితరులు ఉన్నారు.



నకిరేకల్ వార్త

## ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను నియమించాలి

**చిట్యాల, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**



చిట్యాల మున్సిపాలిటీ జాతీయ రహదారిపై పోలీస్ స్టేషన్ కూడలిలో, బస్‌స్టేషన్ వద్ద ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను నియమించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు ఫోన్ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే స్పందిస్తూ జిల్లా ఎస్పీతో మాట్లాడి ట్రాఫిక్ కానిస్టేబుల్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. శాశ్వత పరిష్కారం కోసం అండర్ పాస్‌కై కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసినట్లు ఆయన శ్రీనివాస్‌కు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యేకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు ఆర్యవైశ్యుల సామూహిక వన భోజనం

**చిట్యాల, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

ఆర్యవైశ్య సంఘం పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో నేడు సామూహిక వన భోజన కార్యక్రమం చేపట్టారు. పట్టణ శివారులోని శ్రీ బాలనర సింహస్వామి దేవాలయ సన్నిధిలో సామూహిక వన భోజన కార్యక్రమం చేపడుతున్నట్లు సంఘం భాద్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల, పట్టణ ఆర్యవైశ్యులు, మండలానికి చెందిన ఇతర ప్రాంతంలో నివసిస్తున్న ఆర్యవైశ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కాంగ్రెస్ క్యాడర్ అయోమయానికి గురికావద్దు

**నకిరేకల్, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త :**



కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేనివారు కాంగ్రెస్‌లోకి వస్తున్నట్లు ప్రచారాలకు కాంగ్రెస్ క్యాడర్‌ను అయోమయానికి గురికావద్దని కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ అన్నారు. నకిరేకల్‌లో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టిపిసిసి సభ్యులు రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు నకిరేకల్‌లో చేరికలపై ప్రస్తావన రాలేదన్నారు. కాంగ్రెస్ క్యాడర్‌లో సమర్థ నాయకత్వం, ఆర్థిక స్థోమత ఉండి ప్రజల కష్టాలు తెలిసిన నాయకులు చాలా మంది ఉన్నారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**



మండలంలోని కొండపాకగూడెం గ్రామానికి చెందిన నూతనగంటి యాదయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య.ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి వారి తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ వారి కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# విద్యకు పెద్ద పీట వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం

- కార్పోరేట్ విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



బిసి గురుకుల బాలికల పాఠశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే?

**నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** ప్రతి ఒక 9రికి విద్యను అందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని హుజూర్‌నగర్ శాసనసభ్యులు సైదిరెడ్డి అన్నారు. శనివారం నేరేడుచర్ల మండలంలోని వివిఆర్ స్కూల్ సముదాయంలో ఏర్పాటు చేసిన బిసి బాలికల గురుకుల పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల విద్యార్థులకు ఉత్తమ బోధకులచే కార్పోరేట్ విద్యను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో 1600 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిన ఘనత సిఎం కెసిఆర్‌దే అన్నారు. గురుకుల పాఠశాలలో చదివే ఒక్కొక్క విద్యార్థికి రూ.1.50 లక్షలు వ్యయం చేస్తుందన్నారు. గతంలో జూనియర్ కళాశాలల ఏర్పాటు కోసం రాస్తారోకోలు, ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి ఉండేదని కానీ ఇపుడు ఆ పరిస్థితిలేదన్నారు. త్వరలోపాలకీడు మండలం ముసి ఒడ్డుసింగారం గ్రామానికి వెళ్లే రహదారిలో రూ.3 కోట్లతో స్వంత భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు. నేడు గురుకుల పాఠశాలల్లో సీట్ల కోసం పైరవీలు చేసినా సీటు దొరకని పరిస్థితి ఉందన్నారు. విదా ్యర్థులకు ఎటువంటి ఇబ ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని సిబ్బందిని, ఉపాధ్యాయులను ఆదేశించారు. మొదట విదా ్యర్థులు ఎమ్మెల్యేకు గౌరవ వందనం చేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి రాపోలు నర్స య్య, మున్సి పల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్,రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కొణతం సత్యనారాయణరెడ్డి, గ్రందాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ, మత్స్యశాఖ చైర్మన్ వీరయ్య, సహకార సంఘం చైర్మన్లు అనంతు శ్రీను, శాఖమూరి శ్రీకాంత్, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు ఎల్లబోయిన లింగయ ్య, చిత్తలూరి పెద సైదులు, గురుకుల పాఠశాల ఉమ్మడి జిల్లా ఆరీసివో షకీనా, డిసివో అన్నపూర్ణ, ఎంఈవో చత్రునాయక్, గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అనిత, వెంకటప్పయ ్య, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు, కౌన్సి లర్ తాళ్లూరి సాయి, సర ్పంచ్ నాగరాజు, చింతకుంట్ల సోమిరెడ్డి,అంబటి నాగయ్య, తిప్పన సందీప్, ఆకుల జగతయ్య, తుమ్మలూరు సైదిరెడ్డి, కొమర్రాజు నరేష్, కోమా, రాజ్‌వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

# నకిరేకల్ నియోజకవర్గంలో ఖాళీ అవుతున్న కాంగ్రెస్ పార్టీ

కెసిఆర్ సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే చిరుమర్తి అభివృద్ధిని చూసి

బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

గులాబీ తీర్థం పుచ్చుకుంటున్న కాంగ్రెస్ క్యాడర్

ఒక్కరోజే 200 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరిక



**కేతేపల్లి, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త :** కొత్తపేట గ్రామశాఖ అధ్యక్షులు రాచకొండ సైదులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో 100 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో చందుపట్ల గిరి, ఏసు, రాజు, ధనాకర్ ఉల్లెందుల మహేష్, ఊర విజయ్, రాచకొండ అంజి, చింత సుదర్శన్,శాంతి కుమార్, ఏసోబ్,సిమోను, గుండె రమేష్, కందికంటి రాజశేఖర్, చేను రంజిత్,గుడ్ల శ్రీను, నిమ్మల వీరస్వామి, ఊర చిన్న నాగయ్య, రాములు, ఊర విజయ్, ఊర అఖిల్ కుమార్, పోరెడ్డి పిచ్చిరెడ్డి, రోపికుంట్ల ఉపేంద్రచారి, షేక్ అమీర్, బుడిగే సతీష్,మందు ఏసు,నారగోని రాజు, ఊర వెంకట్ నర్సు,ఇర్మయ ఊర శ్రీరాములు, ఊర నాగయ్య, చందుపట్ల నాగయ్య, ఊర రాములు తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొప్పులప్రదీప్‌రెడ్డి, మండల పార్టీ మారం వెంకట్‌రెడ్డి, జెడ్పీటిసి బొప్పని స్వర్ణలత సురేష్, కానుగు యాదగిరి, సర్పంచ్ జనీకి రాములు, ఎంపిటిసి బుర్ర యాదవ్ రెడ్డి, ఉప సర్పంచ్ రాములు, మాజీ ఎంపిటిసి దాసరి సునిత, రైతు సమన్వయ సమితి డైరక్టర్ మునగ లింగమూర్తి దాసరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో కార్యాలయ భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

ప్రారంభానికి కెటిఆర్ రానున్నట్లు వెల్లడి



**చండూరు, 9సెప్టెంబర్, ప్రభాతవార్త :** చండూరులో నూతనంగా ఏర్పాటు కానున్న ఆర్డీవో కార్యాలయ భవనాన్ని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా నిరుపయోగంగా ఉన్న స్త్రీశక్తి భవనం అన్ని విధాలుగా అనువుగా ఉండటంతో కేటాయించడం జరిగిందని తెలిపారు. కార్యాలయంలో చేపట్టవలసిన మరమ్మమత్తులను త్వరితగతిన పూర్తి చేసి మౌలిక వసతులు కల్పించి భవనాన్ని ప్రారంభోత్స వానికి సిద్ధం చేయాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రారంభోత్స వానికి మంత్రి కెటిఆర్ విచ్చేయనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట్‌రెడ్డి, మున్సి పల్ చైర్‌పర్స న్ తోకల చంద్రకళ వెంకన్న, మార్కెట్ కమిటి చైర్‌పర్స న్ గుర్రం మాధవి వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ పట్టణాధ్యక్షులు భూతరాజు దశరథ, మండల అధ్యక్షుడు పాటల వెంకన్న, కౌన్సి లర్లు చిలుకూరు రాధిక శ్రీనివాస్, గుంటివెంకటేశం, అనంత మంగమ్మ, గిరిధర్, గ్రంధాలయ చైర్‌పర్స న్ తేలుకుంట్ల రాజకుమారి శేఖర్, డిటి దీపక్, ఉజ్జిని అనిల్‌రావు, పున్న ధర్మేందర్, భూతరాజు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్



**మోత్కూరు, ప్రభాతవార్త :** తురుమలగిరి పట్టణంలోని ఎమ్మెల్యే గారి నివాసంలో మోత్కూరు మున్సి పాలిటీ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన కాంగ్రెస్, సీపీఐ పార్టీల నుండి తొంట నరేష్, ఎర్ర వెల్లి నవీన్, తొంట నరేష్, ఎర్రవెల్లి మధు, ఎర్రవెల్లి నరేందర్, బందెల మధు, ఎనుతుల సంతోష్, బోనాల రవి, బోడసాయి, బోడ ప్రవీణ్, ఎర్రవెల్లి పవన్, తొంట దీరజ్, మొదలగు వారు బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై నేడు తుంగతుర్తి శాసనసభ్యులు డా. గాదరి కిశోర్ కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరిగింది. నూతనంగా బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన వారిని గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ మండల రైతుబంధు కోఆర్డినేటర్ కొండ సోమల్లు, మాజీ ఎంపిటిసి పానుగుల్ల విష్ణుమూర్తి మోత్కూరు మున్సి పాలిటీ మూడు నాలుగు అధ్యక్షులు తొంట శ్రీను లొడంగి రామకృష్ణ, కొండగడప రైతుబంధు గ్రామ కో ఆర్డినేటర్ దండబోయిన వెంకన్న, కన్నెబోయిన లింగం, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్రవెల్లి పరుశరాములు, దొండ మహేందర్, తొంట భాస్కర్, బోడ భాస్కర్, లెంకల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు

పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు



**దేవరకొండ, 9సెప్టెంబర్, ప్రభాతవార్త :** మండలంలోని కాచారం గ్రామంలో నిరసనమెట్ల సుందరయ్య పంట పొలంలో విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. చేతితో తాకితే అందే విదంగా వేలాడుతూ ఉన్నాయి. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా తలకు విద్యుత్ వైర్లు తగిలి షాక్‌గురయ్యేలా ఉన్నాయని, అనుక్షణం అప్రమత్తంగా ఉండాల్సి వస్తుందని రైతులు ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలా ప్రమాదకరంగా ఉన్నాయని తెలిసినా విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అదేవిదంగా కరెంటు తీగలు చెట్లకు ఆనుకుని ఉంటడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతోందని, దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని రైతులు అంటున్నారు. విద్యుత్ శాఖ అధికారులు పట్టించు కోకపోవడంతో రైతులల్లో ఆంధోళన తలెత్తుతోంది. అకాల వర్షాలు, గాలికి ఎప్పుడు వైర్లు తెగి ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళకు గురవుతు న్నారు. మూగజీవాలకు సైతం ప్రమాదం పొంచిఉన్న పరిస్థితి నెలకొంది. ఎటువంటిప్రమాదం చోటు చేసుకోకముందే సంబందిత అధికారులు శ్రద్దవహించి విద్యుత్ తీగలను సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

# ఖురాన్ చదవడం ఎంతో గొప్ప విషయం

-రెండు నెలల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది

- సోనియా సభను విజయవంతం చేయాలి

- భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి




**నల్లగొండటౌన్, ప్రభాతవార్త :** చిన్న పిల్లలు 800 పేజీలు ఖురాన్ చదవడం ఎంతో గొప్ప విషయమని మాజీ మంత్రి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. తెలంగాణలో మరో రెండు నెలల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ నెల 17న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలిపారు. సభకు పార్టీ అగ్రనాయకురాలు సోనియా గాంధీ హాజరువుతున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రజలకు ఏం చేస్తారు అనేది ఐదు పాయింట్లు చెప్పారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియమ్మ, ఆమెను ఇవాళ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నానా మాటలు అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రైతులకు రుణాలు అందించాలి

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

**నల్లగొండటౌన్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలలోని రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రుణాలు అందించాలని, కెసిఆర్ రద్దు చేసిన రూ.లక్ష రుణాన్ని కోఆపరేటివ్ బ్యాంకులు త్వరితగతిన పూర్తి చేయాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి కోరారు. శనివారం గొల్లగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన భవనాన్ని పానగల్‌లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నల ్లగొండ పిఏసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నంరాజు, డైరెక్టర్లు రుద్రాక్షి వెంకన్న, సయ్యద్ హాశం, దోటి అంజయ ్య, తక్కెళ్ల రేణుక, సెక్రటరీ కె.అనంతరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సూర మహేష్, యాదా శ్రీనివాసరెడ్డి, ప్రదీప్, కట్ట వెంకట్‌రెడ్డి, ఆదిరెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు పథకాలకు దేశవ్యాప్తంగా ప్రశంసలు : ప్రభుత్వ విప్



ఆలేరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త : రైతు పథకాలకు దేశ వ్యాప్తంగా ప్రశంసలు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతున్నాయని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం రోజున స్తానిక పట్టణ కేంద్రంలో దొంతిరి సోమిరెడ్డి గార్డెన్‌లో ఆలేరు నియోజకవర్గ స్థాయిలో మంజూరైన లక్ష రూపాయల పంట రుణమాఫీ లబ్దిదారులకు ఆత్మీయ సమ్మేళనంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి మాట్లాడారు. రైతులకు సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఆలేరు నియోజకవర్గం 8 సహకార సంఘాల ద్వారా 15 వేల కోట్లు 11 లక్షల రూపాయల నిధులు లబ్దిదారులకు రుణమాఫీ చేశారని పేర్కొన్నారు. బ్యాంకుల ద్వారా ఎలాంటి దరఖాస్తులు లేకుండా రుణాలు ఇస్తున్నది ఒక కేసీఆర్ ప్రభుత్వమేనని అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత రైతులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్తును అందిస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో రైతులు అండగా ఉండి కేసీఆర్‌ను గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అత్యధిక భారీ మెజారిటితో గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదర్‌డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీన్, ఆలేరు మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, చింతకింది చంద్రకళ, సింగల్ విండో డైరెక్టర్‌లు బిసు కృష్ణం రాజు, అరె మల్లేశం, కుల్ల సిద్దుల, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు పత్తి వెంకటేష్, కుండే సంపత్, పాశికంటి శ్రీనివాస్, పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేస్, యూత్ అద్యక్షులు పూల శ్రవణ్, ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, మహేంద్ర అద్యక్షులు జూకంటి వెంకటేస్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

## ఎమ్మెల్యే రవీంద్రకుమార్



దేవరకొండ, 9సెప్టెంబర్, ప్రభాతవార్త : మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలోని20మంది మహిళలకు కుట్టుమిషన్లు ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఆర్థికంగా ఎదగాలన్నారు. పేద ప్రజలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మైనార్టీల సంక్షేమానికి సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని, సర్వమతాల సంప్రదాయాలకు ఆచార వ్యవహారాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పేద ప్రజల అభ్యున్నతితోపాటు అన్ని వర్గాల సక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వినూత్న సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల పక్షపాతి అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు యసాని రాజవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్ రజియా సుల్తానా, బార్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, రమావత్ మోహన్ కృష్ణ, జావిద్ ముక్తి తౌఫిక్ ఖాద్రి, ఇలియస్, బొడ్డుపల్లి కృష్ణ, వున్న శ్రీనివాస్, ఇలియస్ పటేల్, అప్రోజ్, సలీమ్, జావిద్ పొట్ట మధు, జమిర్ ,తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

కోదాడ రూరల్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మునగాల మండలం నారాయణగూడెం, ఆకుపాముల, సీతానగరం గ్రామాలకు చెందిన 182 మంది పేదలకు ఆయన ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని 41 మందికి రూ. 15 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మునుపెన్నడూ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం వచ్చాక సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేదకు అందించామని ఆయన అన్నారు. గూడు లేని వారు ఎన్నో ఏండ్ల నుండి అభద్రతా భావంతో ఉంటున్నారన్న ప్రజల కల ఈ రోజు నెరవేరిందన్నారు. ఇక్కడ నివసిస్తున్న పేదలకు ఇండ్ల పట్టాలు మంజూరు చేసే అవకాశం తనకు కలగడం సంతోషంగా ఉందన్నారు. పేదవాళ్లు ఎన్నో ఏళ్లుగా ఏ హక్కు లేకుండా జీవించడం వలన అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలుసుకున్న ముఖ్యమంత్రి ఇళ్ల పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఆపద సమయంలో వైద్య ఖర్చుల కోసం భాదిత కుటుంబాలకు



సీఎం కెసిఆర్ అందజేస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్, ఎంపిపిలు చుండూరు వెంకటేశ్వర్లు, యాతాకుల జ్యోతి మధుబాబు, మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తహసీల్దార్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగులందరికీ న్యాయం



నల్లగొండటౌన్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ న్యాయం చేయడం జరుగుతుందని భువనగిరి పార్లమెంట్ సభ్యులు, మాజీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట తెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న దీక్షలను శనివారం సందర్శించి సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఎన్నికల ముందు కాంట్రాక్ట్ ఉద్యోగులకు హామీ ఇచ్చిన కెసిఆర్ అధికారంలోకి వచ్చినతర్వాత వారికి ఇచ్చిన హామీలను విస్మరించాడని, కాంట్రాక్ట్ ఉద్యోగులను శ్రమ దోపిడి చేస్తున్నాడని ఆరోపించారు.

# నూతన డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ పంచాయతీరాజ్ కార్యాలయంను ప్రారంభించిన ఎమ్మెల్యే భగత్

పెద్దవూర, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : మండల కేంద్రంలో నూతన డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ పంచాయతీరాజ్ కార్యాలయాన్ని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి అబ్బిడి కృష్ణారెడ్డి, పాక్స్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జటావత్ రవినాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ ఆడెపు రామలింగయ్య, కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె.బషీర్, పార్టీ ప్రధాన కార్యదర్శి మునిరెడ్డి, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు ఎస్‌కె.అబ్బాస్, మండల యూత్ నాయకుడు మెండె సైదులుయాదవ్, మూడావత్ శివాజీనాయక్, మండల ఎస్‌టీసెల్ అధ్యక్షుడు రమావత్ రవి, మండల ఎస్‌సీసెల్ అధ్యక్షుడు పెద్దులు, మార్కెట్ డైరెక్టర్ కిషన్‌నాయక్, బిఆర్ఎస్ విద్యార్థి నాయకుడు జోగు రమేష్, పెద్దవూర మండల ఎంపిటిసి, సర్పంచ్‌లు స్థానిక తహశీల్దార్ సాంబల సరోజ, ఎంపిడిఓ పంచాయతీరాజ్ సిబ్బంది తదితరులు



# తెలుగు పరిరక్షణ సారధులు భాషోపాధ్యాయులే

నల్లగొండటౌన్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : తెలుగు గొప్పదనాన్ని ముందు తరాలకు అందించవలసిన గురుతర బాధ్యత తెలుగు భాష ఉపాధ్యాయులపై ఉందని ప్రముఖ సాహితివేత్త, ఆర్తి కవి బైరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. శనివారం నల్లగొండలోని బిసి స్టడీ సర్కిల్‌లో తెలుగు భాష అభ్యసనాభివృద్ధి వేదిక (లాంగ్వేజ్ లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ఫోరం ఫర్ తెలుగు లిఫ్ట్) ఆధ్వర్యంలో జరిగిన కాళోజీ జన్మదిన వేడుకలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను సృజనశీలురుగా తీర్చిదిద్దడానికి పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మోత్కూరుకు చెందిన మెరుగు మల్లేశం రాసిన తెలుగు భాషా శతకాన్ని పరిచయం చేశారు. సృజన సాహితి అధ్యక్షులు పెరుమాళ్ల అనంద్ మాట్లాడుతూ పిల్లల అభ్యసనాభివృద్ధి కోసం ఉపాధ్యాయుల వృత్తిపరమైన అభివృద్ధి కోసం, తెలుగు భాషాభివృద్ధి కోసం ఒక ప్రత్యేక వేదిక ఆవిర్భవించడం శుభపరిణామం అన్నారు. లిఫ్ట్ జిల్లా గౌరవ అధ్యక్షులు మాదగాని శంకరయ్య మాట్లాడుతూ భవిష్యత్‌లో ఈ వేదిక ద్వారా పిల్లల కోసం అనేక కార్యశాలలు, భాష కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సాగర్ల సత్తయ్య, కోమటి మదుసూదన్, ఉప్పల పద్మ, వెంకటేశ్వర్లు, నరసింహ, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి చంద్రశేఖర్, రాములు, మీనయ్య తదితరులున్నారు.



## చంద్రబాబునాయుడు అరెస్ట్‌ను నిరసిస్తూ..టిడిపి అధ్వర్యంలో జగన్ దిష్టిబొమ్మ దగ్ధం

మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా శనివారం పట్టణ టిడిపి అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ అధ్వర్యంలో పట్టణంలోని స్థానిక బస్టాండ్ వద్ద సాగర్ రోడ్డుపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు. ఎపి సిఎం జగన్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం టిడిపి జాతీయ పార్టీ క్రమశిక్షణ కమిటి సభ్యుడు, నియోజకవర్గ ఇంచార్జి బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 42 కేసులో ముద్దాయిగా 16 నెలలు జైల్లో ఉండి మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన జగన్ చంద్రబాబును అర్ధరాత్రి అరెస్ట్ చేయడం సరైంది కాదన్నారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని, లేకుంటే ఆందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ చిలకల వెంకన్నయాదవ్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ సైదులు, నాయకులు నసీరోద్దీన్‌బాబా, ఉప్పలపాటి గోపాలకృష్ణ, రాష్ట్ర దళిత అధికారప్రతినిధి నూకపంగ కాశయ్య, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి బొంగరాల మట్టయ్య, మన్యానాయక్, వెంకటేశ్వర్లు, నాగేందర్, రాంరెడ్డి, మున్నా, వెంకటేశ్వర్లు, నగేష్, గంధం శ్రీనివాస్, అనంత రాములు, వెంకట్‌రెడ్డి, లింగానాయక్, సైదులు, అనుముల సైదులు, శోభన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరిక

మిర్యాలగూడ క్రైం,సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజా సంక్షేమ పథకాల కోసం సిఎం కెసిఆర్ నిరంతరం అహర్నిశలు కృషి చేస్తున్నారని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం ఈదులగూడెం మాజీ కౌన్సిలర్ జన్నపాల గురువయ్య, జన్నపాల సందీప్‌తో సహా 50మంది వివిధ పార్టీలకు చెందిన యువకులు, మహిళలు, కార్యకర్తలు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుండి కార్యకర్తలు , నేతలు బిఆర్ఎస్ వైపు మొగ్గుచూపుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో చినలింగయ్య, కాశయ్య, శ్రీనివాస్, నాగమణి, లక్ష్మి, ప్రశాంతి, జ్యోతి, సుదర్శన్‌స్వామిలున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బొద్దు నందకిశోర్‌యాదవ్, వార్డు అధ్యక్షులు చిమట యాదగిరి, ఎలుగుబెల్లి నాగరాజు, చిమట వెంకట్రామయ్య, జన్నపాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## కాళోజి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: డిఎస్‌పి

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

తెలంగాణ యాస భాషను ప్రపంచానికి చాటిచెప్పిన ఘనుడు కాళోజి నారాయణరావు అని మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి అన్నారు. శనివారం పట్టణంలోని మేరెడ్డి రామచంద్రారెడ్డి గ్రంథాలయంలో కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజి నారాయణరావు ఆశయ సాధనకు ప్రతి కృషి చేయాలన్నారు. మాతృభాష ప్రాముఖ్యతను తెలంగాణ ప్రజానీకానికి వివరించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్యయాదవ్, లైబ్రేరియన్ సుధాకర్, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు దశరథనాయక్, సుదర్శన్‌రెడ్డి, మధుకుమార్, సత్యం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## రాజీమార్గమే రాజ్యమార్గం: జూనియర్ సివిల్ జడ్జ్ సూర సుమలత

ఆలేరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:

క్షణికావేశంలో ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకున్న కక్షిదారులకు సత్వర న్యాయం కల్పించేందుకు అత్యున్నత న్యాయస్థాయి కల్పించిన లోక్ అదాలత్ ద్వారా రాజీ పడవచ్చని ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి సూర సుమలత అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా ఆలేరు పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో జరిగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో కక్షిదారులనుద్దేశించి ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో కక్షలకు కార్పన్యాలకు చోటు లేదని, నేర రహిత సమాజ స్థాపన కోసం ప్రభుత్వాలు చేస్తున్న కార్యక్రమాల్లో భాగంగా గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నేరాలను అదుపు చేసేందుకు ఎన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్న, కొన్ని సందర్భాల్లో నేరాలు జరుగుతున్నాయని అన్నారు. దేశంలో అన్ని కోర్టులలో పెద్ద ఎత్తున కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు సుప్రీంకోర్టు లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా బెయిలబుల్ కేసులు, పెట్టి కేసులు, రాజీ పడదగ్గ కేసులను ఇరువురు కక్షిదారులు సమన్వయంతో రాజీ పడి కేసులు ఉపసంహరించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రావుల రవీందర్‌రెడ్డి, సీఐ సురేందర్‌రెడ్డి, ఎస్ఐ వెంకట్‌శ్రీను, లోక్పాల సభ్యులు సంతోషి, పెంట రమేష్, న్యాయవాదులు గొట్టిపాముల సాయి, కృష్ణ, హరికృష్ణ, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ

ఆలేరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:

ఆలేరు అభివృద్ధి జరగాలంటే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ ప్రకటన చేయాలని ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ డిమాండ్ చేస్తూ శనివారం రోజున స్థానిక రైల్వే స్టేషన్ ముందు కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మన ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీ 1952లో ఏర్పడినప్పుడు ఆలేరు అసెంబ్లీ ఏర్పడినది. కానీ ఆరోజు నుండి ఈరోజు వరకు అన్ని రంగాల్లో విద్యారంగం, వైద్యరంగం ప రిశ్రమరంగం, వ్యాపార రంగంలో వెనకబడి పోయింది. ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఉండే అన్ని అర్హతలు ఉన్నాయని అన్నారు. రెవెన్యూ డివిజన్ వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పసుపునూరి వీరేశం, రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్, బడుగు జహంగీర్, బండెల సుభాష్, మహేస్, తోట మల్లయ్య, కల్లెం ఆదవయ్య, తదితరులు పాల్గొన్నారు.







## శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 9ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం అవంతీపురంలో ప్రసిద్ధిగాంచిన శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి, సరస్వతి దేవాలయాల్లో శనివారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ హరిబాబు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. నిజ శ్రావణమాసం అరుద్ర.నక్షత్రం పురస్కరించుకొని అవంతీపురంలోని ఆలయానికి చేరుకోగా పూజారులు సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, రాధాకృష్ణమాచార్యులు, రామాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిసా ఇంటర్ నేషనల్ అవార్డుకు హన్యానాయక్ ఎంపిక

మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలో వృద్ధులు, అనాధలకు సేవ చేస్తున్న ఫేయిత్ బంజారా ఆశ్రమ నిర్వాహకులు దీరావత్ హన్యానాయక్, రమాబాయి, సుధారాణిలు మదర్ థెరిసా అంతర్జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. శనివారం హన్యానాయక్ మాట్లాడుతూ కుష్టు రోగులకు, అనాధలకు, వృద్ధులకు ఆశ్రయం కల్పించి వైద్య సేవలందించినందుకు గాను ఢిల్లీలోని ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ మేనేజ్ మెంట్ సంస్థ వారు తమ సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈనెల 30న ఢిల్లీలో నిర్వహించే కార్యక్రమంలో అవార్డులను అందించనున్నట్లు తెలిపారు. తమ సేవలను గుర్తించిన సంస్థకు, తమ సేవ కార్యక్రమాలకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీకోటిరెడ్డి

త్రిపురారం,9సెప్టెంబర్,ప్రభాతవార్త:

మండలంలోని బాబాసాయిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ గోపగాని విజయభాస్కర్ మనవరాలు జన్మదిన వేడుకల్లో శనివారం నల్లగొండ ఎమ్మెల్సీ మంకెన చిన్న కోటిరెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపగాని శ్రీనివాస్, వెంకట నర్సయ్య, బచ్చు సాంబయ్య,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలి

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

నేటి నుండి 17వ తేదీ వరకు జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ అన్నారు. శనివారం మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. ప్రపంచ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించిన నాటి తెలంగాణ సాయుధ పోరాటం నేటి తరానికి ఆదర్శమని, భూమి, భుక్తి కొరకు పేద ప్రజల విముక్తి కొరకు సామన్యులు సైతం ఆయుధాలు పట్టుకుని దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా నడిపిన మహత్తర పోరాటమని ఆనాటి పోరాటానికి కులం, మతం లేదని ప్రజలందరూ కమ్యూనిస్టు పార్టీల నాయకత్వంలో ఎర్ర జెండా ఒక పక్క తుపాకి మరొక పక్క ఎత్తుకుని దొరలు, భూస్వాములను తరిమికొట్టి లక్షల ఎకరాల భూమి పంచిన చరిత్రను ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సూర్యాపేట ప్రాంతంలో ఏ ఊరికి వెళ్లినా, ఏ వాడకు వెళ్లినా త్యాగాలు, పోరాటాలు, ఆనవాళ్లు అడుగడుగునా అచ్చు వేసినట్లుగా కనబడతాయన్నారు. ఇలాంటి చరిత్రను తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను మండలంలోని అన్ని గ్రామాల్లో నేడు ఉదయం 10 గంటలకు అన ంతారం క్రాస్ రోడ్డు నుండి బైక్ ర్యాలీ ప్రారంభించి సెప్టెంబర్ 17 నాటికి చీదెళ్ల గ్రామంలో ముగుస్తుందన్నారు. ఈ బైక్ ర్యాలీ అనంతరం



అనంతారం, పొట్లపహాడ్, మీదుగా నాగులపాటి అన్నారం గ్రామం చేరుకుంటుందని నేడు జరగబోయే ర్యాలీకి సీపీఎం పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, చిన్నపంగి నరసయ్య, మండల కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు, గుర్రం గోపాల్‌రెడ్డి, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, కొండమీది రాములు, వెన్న వెంకట్‌రెడ్డి, కొండమీది వెంకన్న, చిన్నపంగి గోపి, కొండమీద గోపయ్య, కొండమీద వెంకన్న, చిన్నపంగి వెంకన్న, శ్రీను, సైదులు, సంతోష్, జాల గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## ఇంటింటికి మట్టి సేకరణ

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

మేరా మాటీ మేరా దేశ్‌లో భాగంగా బిజెపి మండల ప్రధాన కార్యదరి ్శ తాళ్లపెల్లి మధు ఆధ్వర్యంలో మండలంలోని లింగాల గ్రామంలో శనివారం ఇంటింటికి వెళ్లి పవిత్ర మట్టిని సేకరించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ నా నేల నా మట్టి నా దేశం కార్యక్రమంలో పవిత్ర మట్టిని సేకరించి లింగాల బిజెపి సంకినేని సేన ఆధ్వర్యంలో భారత ప్రజలందరూ కుల, మత, ప్రాంత, వర్గ, వర్ణ, లింగ విభేదాలు లేకుండా అందరూ ఒకటే అనే భావనతో ప్రముఖులు, అమర జవాన్ల స్మారకార్థం ఢిల్లీలో స్మృతి వనం నిర్మాణానికై మట్టి సేకరణ జరిగిందని అన్నారు. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడి సోమయ్య, మామిడి శ్రీనివాస్, మామిడి బ్రహ్మం, సతీష్, జానకిరాములు, కృష్ణయ్య, రాములమ్మ, సంధ్య, సంకినేని యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ఆవశ్యకత పై ముగ్గుల పోటీల నిర్వహణ

సూర్యాపేట,సెప్టెంబర్09ప్రభాతవార్త:

జిల్లాలో 18 ఏళ్ళు నిండిన యువతి, యువకులు ఓటు హక్కు నమోదు చేసుకునే విదంగా ఓటు హక్కు అవశ్యకతపై స్వీప్ కార్యక్రమంలో భాగంగా మహిళలచే ముగ్గుల పోటీలు నిర్వహించామని ఆదనవు కలెక్టర్ ఏ. వెంకట్ రెడ్డి అన్నారు. జిల్లాలోని ముగ్గుల పోటీ కార్యక్రమంలో భాగంగా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు మహిళా సంఘాలు, గ్రామీణ ప్రజలతో ముగ్గుల పోటీ ల కార్యక్రమాలు ఏర్పాటు చేసి నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా లో ఈ. సి.ఐ నిబంధనల మే రకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ యస్. వెంకట్రావ్ సూచనల ద్వారా జిల్లాలోని ముగ్గుల పోటీ కార్యక్రమం విజయ వంతంగా చేపట్టామని, జిల్లాలోని 6వ తేదీన గ్రామీణ స్థాయిలో అలాగే తేదీ 7,8 న మండల స్థాయిలో అదేవిదంగా జిల్లా కలెక్టరేట్ నందు 9న జిల్లా స్థాయికి వచ్చిన మహిళలచే ముగ్గుల పోటీలు చేపట్టి ప్రధమ బహుమతి కింద కొడదకు చెందిన యం. పద్మావతి కి రూ.3 వేలు, హుజూర్ నగర్ కి చెందిన యల్. విజయ కుమారి ద్వితీయ బహుమతి కింద రూ.2 వేలు అలాగే సూర్యాపేట కు చెందిన కె. సాయి శ్రీ కి త్వితియా బహుమతి కింద రూ. వెయ్యి తో పాటు అందరికి ప్రశంసా పాత్రలు అందించ అభినందించడం జరిగిందని అలాగే కన్సోలేషన్ కింద చివేముల కి చెందిన రేణుక, హుజూర్ నగర్ కి చెందిన



సుజాతకు బహుమతులు అందించామని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లాలో మహిళా సంఘాలు ఎక్కువగా పాల్గొన్నారని తెలుపుతూ గ్రామీణ స్థాయిలో నుండి మండల స్థాయికి వచ్చిన వారికి కూడా మండల స్థాయిలో రూ.వెయ్యి అందచేసి ప్రసంశ పాత్రలు అందించామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్. డి.ఓ వీరబ్రహ్మ చారి, డి.ఆర్.డి.ఓ కిరణ్ కుమార్, తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఎన్నికల సిబ్బంది , మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## భాషా దినోత్సవం సందర్భంగా కవికు సన్మానం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



తెలుగు భాష అభ్యసనాభివృద్ధి సమితి నల్గొండ వారు నల్గొండలో నిర్వహించిన తెలంగాణ భాషా దినోత్సవం, కాళోజీ జయంతి సందర్భంగా తెలుగు భాషా శతక రచయిత సహజ కవి మెరుగు మల్లేశంని నూతన వస్త్రాలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి శీలం భద్రయ్య, సృజన సాహితి అధ్యక్ష, కార్యదర్శిలు పెరుమాళ్ళ ఆనంద్, సాగర్ల సత్తయ్య, రచయిత తెలుగు భాషోపాధ్యాయులు మాదగాని శంకరయ్య, కవియిత్రి ఉప్పల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మొగిళిపాకలో వైభవోపేతంగా నూతన బొడ్రాయి ప్రతిష్టా కార్యక్రమం

వలిగొండ, ప్రభాతవార్త :

మండలంలోని మొగిలిపాక గ్రామంలో నూతన బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవాలలో భాగంగా శనివారం వేదపండితుల మంత్రోత్సవాలతో స్థాపిక ఆవాహిత దేవతల పూజ, జపాలు, హోమాలు, క్షీరతర్పణాలు, నివేదన, హారతి, గ్రామమహిళలచే సామూహిక కుంకుమార్చన, ప్రసాద వితరణ, సాయంత్రం 4 గంటలకు మహిళలకే నాభిశిలకు జలాభిషేకం, ధాన్యాధివారం, పుష్పాదివాసము, మహానివేదన హారతి, మంత్రపుష్పం ప్రసాద వితరణ పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముద్దసాని కిరణ్‌రెడ్డి మాట్లాడుతూ .. నేడు జరిగే ప్రతిష్ట కార్యక్రమానికి గ్రామస్తులు, బంధు మిత్రులు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముద్దసాని శశికళారెడ్డి, ఉపసర్పంచ్ భీమనబోయిన నర్సి ంహా, గ్రామపంచాయతీ పాలక



మండలి సభ్యులు, గ్రామపెద్దలు గ్రామస్తులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త జంటకు రూ.10వేల ఆర్ధిక సాయం చేసిన కౌన్సిలర్ భగత్

భువనగిరి ప్రభాతవార్త:



హనుమాన్ వాడకు చెందిన మోర నర్సి ంగరావు గురుస్వామి కూతురు వివాహం అయిన సందర్భంగా ఏడవ వార్డు కౌన్సి లర్ దిడ్డికాడ భగత్ హాజరై నూతన గంటను ఆశీర్వదించి రూ.10వేలను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నరాల రమేష్, సెక్రటరీ వార్డు ఇన్చార్జి జగదీష్‌చారి, పిట్టల శేఖర్, యాట గణేష్ మణికంఠ పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి జర్నలిస్టుల వినతి

రాజాపేట ప్రభాతవార్త:

ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి శనివారం ఆలేరు క్యాంప్ కార్యాలయంలో రాజాపేట జర్నలిస్ట్ అసోసియేషన్ తరపున రాజాపేట జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు. రాజాపేట జర్నలిస్టులుగా దశాబ్ద కాలంగా పనిచేస్తు ఇప్పటివరకు ఇంటి స్థలం తీసుకోలేదని ఎమ్మెల్యేకు విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కలెక్టర్‌తో చర్చించానని, మీరు కలెక్టర్‌ను కలిసి తహసిల్దార్ ద్వారా ఇంటి స్థలాలు పొందాలని సూచించారు. వినతిపత్రం అందజేసిన వారిలో రాజాపేట జర్నలిస్ట్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు పెంట రమేష్, అధ్యక్షులు ఉప్పల రమేష్, ఉపాధ్యక్షులు తిప్పారం కనకయ్య, ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల నరసింహులు, సహాయ కార్యదర్శి భూపతి శ్రీనివాస్, కోశాధికారి



కలకుంట్ల శేఖర్, సభ్యులు చిన్నం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్ధిగా దరఖాస్తు చేసుకున్న పడాల శ్రీనివాస్

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ ఆలేరు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా శనివారం నాంపల్లి బీజేపీ పార్టీ ఆఫీసులో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గంలో బీజేపీ గెలుపు కోసం కృషి చేస్తానని తనకు టికెట్ కేటాయించాలని కోరినట్టు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై సీపీయం నిరసన

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**
పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలపై సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆత్మకూరు మండలం కప్రాయిపల్లి గ్రామంలో నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా సీపీయం పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం మాట్లాడుతూ .. కేంద్ర ప్రభుత్వ విధానాలతో దేశంలో నిత్యావసర సరుకుల ధరలు సామాన్యులు కొనలేని విధంగా, రోజురోజుకు హద్దు అదుపు లేకుండా పెరుగుతున్నాయని అన్నారు. కుల, మత, ఘర్షణలు, ఉద్యోగాలు లేక నిరుద్యోగులు, జీఎస్టీ పేరుతో పన్నుల భారంతో బియ్యం, పప్పు, కూరగాయలు, వంట నూనెల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, ప్రజలు గగ్గోలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ అధికారంలో రాక ముందు కేవలం రూ.500లు ఉన్న గ్యాస్ ధర, మోడీ ప్రభుత్వం ఈ తొమ్మిదేండ్ల కాలంలో ఏకంగా రూ.1200లు పెరిగిన విషయాన్ని, ఎన్నికల కోసం రూ.200లు తగ్గించిన విషయాన్ని అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర




ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. మళ్లీ ఎన్నికల్లో గెలవాలని, కొత్త కొత్త హామీలతో ప్రజల ముందుకు వస్తున్నారని, ఈ ఎన్నికల్లో ప్రజలు, వారికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ గ్రామ కార్యదర్శి పొనగాని భిక్షపతి, బద్దం ఇంద్రారెడ్డి, మేడబోయిన సంజీవ పంజాల వీరయ్య, బ్రహ్మచారి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తూ దరఖాస్తు చేసుకున్న రచ్చ శ్రీనివాస్

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**
బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ నేత బీజేపీ భువనగిరి అసెంబ్లీ టికెట్ ఆశిస్తూ బీజేపీ రాష్ట్ర కార్యాలయం శ్యాంప్రసాద్ ముఖర్జీ భవన్ భాగ్య నగరంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలుగా పార్టీకి ఎనలేని సేవలు అందిస్తూ నిత్యం ప్రజల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని అన్నారు. అదేవిధంగా సేవా కార్యక్రమాలలో కూడా గత 30 సంవత్సరాలకు పైగా ముందున్నారని అన్నారు. కార్యకర్తగా, నాయకుడిగా, పట్టణ అధ్యక్షుడిగా, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడిగా, ప్రస్తుతం మండల ఇంచార్జిగా స్టేట్ కౌన్సిల్ మెంబర్‌గా అనేక కార్యక్రమాలు చేపట్టి పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన తనకు రాష్ట్ర బీజేపీ నాయకత్వం తనకు భువనగిరి అసెంబ్లీ టికెట్ కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తనకు భువనగిరి బీజేపీ అసెంబ్లీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరారు. బడుగు బలహీన వర్గాలకు చెందినటువంటి తనకు టికెట్ ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో



ఆయన టికెట్ కోసం దరఖాస్తు చేసుకోగా ఆయన వెంట ఆయన అభిమానులు, అనుచరులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా వారందరితో కలిసి బీజేపీ భువనగిరి టికెట్ కోరుతూ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన దరఖాస్తు చేసుకున్నారు. ఎన్నికల కోఆర్డినేటర్లు బీజేపీ రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, ఆకుల విజయలక్ష్మి, సుభాష్ చందర్‌జీకి దరఖాస్తు ఇవ్వడం జరిగింది. బీజేపీ జిల్లా కోశాధికారి కాధూరి, అచ్చయ్య, సంతోష్, ఓబీసీ నాయకురాలు దశరథ లక్ష్మి, సులోచన, మాధవి, కీర్తి, సువర్ణ, పద్మ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

**మోత్కూరు, ప్రభాతవార్త :**
తెలంగాణ జీవిత చలన శీలి, కాళోజీ పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణకు ఇచ్చిన మహనీయులు, వైతాళికుడు, ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం మోత్కూరులో కాళోజీ నారాయణరావు 109వ జయంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ నిజాం ధమన నీతికి నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా కలం ఎత్తిన గొప్ప వ్యక్తి కాళోజీ నారాయణరావు అని పేర్కొన్నారు. తెలుగు భాషను చైతన్యం చేయడంలో కాళోజీ నిరంతరం కృషి చేశారన్నారు. కాళోజీ స్వాతంత్ర సమరయోధుడుగా తెలంగాణ ఉద్యమకారునిగా 1992 సంవత్సరంలో దేశంలో రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ అందుకున్న గొప్ప ప్రజాకవి కాళోజీనే



అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, స్థానిక ఎస్.సి.ఎస్. టీనాయకులు తొంట భాస్కర్, ఆకుల రవి, ఇటుకల రాజు, బుంగ యాదయ్య, తొంట తిరుపతి, కె. జనార్ధన్, అంజయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.
ఐఆర్‌సీఎస్ రక్తదాతలకు ప్రశంసాపత్రాలు పంపిణీ

## వాసాలమర్రి గ్రామపునఃనిర్మాణ పనుల ప్రారంభంపై సమీక్ష

**తుర్కపల్లి, ప్రభాతవార్త ::**
తుర్కపల్లి మండలం ముఖ్యమంత్రి దత్తత గ్రామమైన వాసాలమర్రి గ్రామ పునఃనిర్మాణ పనుల ప్రారంభంపై జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డి శనివారం సమీక్షా సమావేశాన్ని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వాసాలమర్రి గ్రామ పునఃనిర్మాణ పనులు చేపట్టుటకు లే అవుట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పునఃని ర్మా ణంలో భాగంగా 481 ఇండ్లను నిర్మించుటకు లే అవుట్‌ను తయారు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 103 పక్కా ఇండ్లు



ఉన్నాయని, 336 పెంకుటిల్లు కచ్చా ఇండ్లను తొలగించుటకు చేపట్ట బడు పనులపై చర్చించినట్లు తెలిపారు. వెంటనే 336 పెంకుటిండ్లను, కచ్చా ఇండ్లు ఉన్న కుటుంబాలను వారు నివసించుటకు వారికి సంబంధించిన వేరే చోట నివాసం ఉండే వారికి, ఎటువంటి నివసించుటకు ఆధారం లేని వారి వివరాలను మూడు రోజుల్లో అధికారులు గుర్తించాలని ఆదేశించారు. ఇట్టి వివరాలను సేకరించుటకు టీములను వేయవలసిందిగా ఎంపీడీవోను ఆదేశించారు. టీముల పనితీరును సూపర్‌విజన్ చేయుటకు డీఎల్‌పీవో, మండల తహసిల్దార్, ఎంపీడీవో, ఎంపీవోలను ఆదేశించారు. పునఃనిర్మాణ పనులు ప్రారంభించుటకు సంబంధించిన అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. అనంతరం గ్రామంలో అభివృద్ధి పనుల్లో భాగంగా నిర్మిస్తున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, ఆరోగ్య ఉప కేంద్రం, అంగన్‌వాడీ కేంద్ర భవనాలను పరిశీలించారు. ఇట్టి భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి, మండల స్పెషల్ అధికారి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్, సర్పంచ్ పోగుల ఆంజనేయులు, ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్ పంచాయతీ రాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఏఈ తులసీకృష్ణ, వార్డు సభ్యులు బొల్లారం రవి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.




## శాఖా గ్రంధాలయంలో ఘనంగా కాళోజీ జయంతి

**మోత్కూరు, ప్రభాతవార్త :**



తెలంగాణ భాషా దినోత్సవం పురస్కరించుకొని శనివారం మోత్కూరు శాఖా గ్రంధాలయం ఆవరణలో ప్రజాకవి కాళోజి జయంతిని ప్రజాభారతి సాహితీ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా సంస్థ ప్రధాన కార్యదర్శి గుమిడెల్లి వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ యాసకు గుర్తింపు తెచ్చిన కాళోజి జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు బోళ్ళ హనుమంతు బయ్యని రాజు కూరెళ్ల యాకుస్వామి సజ్జనం మనోహర్ బీసీ సంఘం నాయకులు అవిశెట్టి అవిలిమల్లు గ్రంథాలయ ఇంచార్జి బాబుచారి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రక్తదాతలకు ప్రశంసాపత్రాలు పంపిణీ

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**



గత నెలలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీఎస్)ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన నేతాజీ యువజన మండలి ఆత్మకూరు సభ్యులకు శనివారం రాష్ట్ర గవర్నర్‌చే పంపబడిన ప్రశంసాపత్రాలను సొసైటీ ఆత్మకూరు చైర్మన్ ప్రతికంఠం పూర్ణచందర్‌రాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రక్తదానం ఎందరి ప్రాణాలనో కాపాడుతుందని, సహకరించిన దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్ష, కార్యదర్శులు శంతన్‌రాజు, ఉపాధ్యక్షులు జెట్ట యాదగిరి, మురళీకృష్ణ, సుభాష్‌రెడ్డి కిరణ్, శివాజీ, మహేష్, దుశ్యంత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ధరఖాస్తు చేసుకున్న అబ్బయ్య, మల్లారెడ్డి

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**



ఆత్మకూరు(ఎం) రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు బొట్టు అబ్బయ్య, మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డిలు ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థిలకై ధరఖాస్తు చేసుకున్నారు. హైదరాబాద్‌లోని నాంపల్లిలో గల బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికు ధరఖాస్తు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కో.కన్వీనర్ గాడిపల్లి ఉదయ్‌కుమార్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు బండి ఉప్పలయ్య, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు ఎడ్ల అనిత, సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

## సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యుడు ధనుంజయనాయుడు

*నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*

ఈనెల 11 నుండి 17 వరకు సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు కోరారు. శనివారం నేరేడుచర్ల సిపిఐ కార్యాలయంలో మండల సిపిఐ కార్యవర్గ సమావేశాలలో మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాటం మొదలుకొని నేటి ప్రత్యేక తెలంగాణసాధన కొరకు జరిగిన అన్ని పోరాటాలకు సిపిఐ పార్టీ నాయకత్వం వహించిందని, విద్యార్థులకు శాస్త్రీయ విద్యా విధానం కావాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని, వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశ పెట్టాలని అనేక పోరాటాలు నిర్వహించి సాధించామని, రైతాంగానికి అవుట్ ఫుట్ సబ్సిడి కొరకు చేసిన పోరాట ఫలితమే తెలంగాణ ప్రభుత్వం



ప్రవేశ పెట్టిన రైతుబంధు పథకంఅని పేర్కొన్నారు. ఈ సమావేశానికి మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి, మండల సిపిఐ కార్యదర్శి ఎల్లబోయిన సింహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐటియుసి పట్టణ ప్రధాన కార్యదర్శి గోరుగంతం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలుమగలను కలిపిన లోక్ అదాలత్

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*

శనివారం కోర్టులో జరిగిన లోక్ అదాలత్ ఒక జంట కలిసిపోయి తిరిగి సంసార జీవితం గడపటానికి వేదిక అయింది. వివరాల్లోకి వెళితే..పాలకీడు మండలం చెరువుతండాకు చెందిన అజ్మీర సౌమ్య - బుజ్జి దంపతుల కూతురైన సుజాతను అదే మండలం కల్మెటతండాకు చెందిన రూపావత్ శ్రీనుకు ఇచ్చి15 సంవత్సరాల క్రితం వివాహం జరిపించారు. వీరికి ఇద్దరు మగ పిల్లలు జన్మించారు. అనంతరం గత సంవత్సర కాలంగా సదరు శ్రీను చెడు వ్యసనాలకు బానిసై సుజాతను అదనపు కట్నం కొరకు మానసికంగా శారీరకంగా వేధించి గత మార్చి నెలలో ఇంటి నుండి గెంటివేయడంతో సుజాత పాలకీడు పోలీస్‌స్టేషన్‌లో తన భర్త శ్రీనుపై ఫిర్యాదు చేయగా ఎస్ఐ సైదులు శ్రీనుపై కేసు నమోదు చేసి ఛార్జ్ షీట్ కోర్టుకు సమర్పించారు. నేటి లోక్ అదాలత్‌లో శ్రీను తన భార్య సుజాతతో రాజీ పడి తన భార్యను, పిల్లలను మంచిగా చూసుకుంటానని, ఎలాంటి ఇబ్బందులకు గురి చేయనని హామీ పత్రం రాసి ఇచ్చి తన భార్యను కాపురానికి తీసుకు వెళ్లాడు. లోక్ అదాలత్ ఒక కాపురాన్ని సరిదిద్దటం పట్ల న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసులు హర్షం

# ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*

వైద్యం కోసం వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లో స్వాతి ఆర్థో యాక్సిడెంట్ కేర్ హస్పటల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతున్నపుడు ఆ ప్రాంతానికి రకరకాల ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రైవేట్ సెక్టార్ కూడా విస్తరిస్తుందన్నారు. ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సదుపాయాలు ఉండటం చాలా మంచిదని ప్రాణాలు కాపాడే అతి విలువైన సమయంలోనే అందుబాటులో ఆస్పత్రులు ఉంటే ప్రాణాలు కాపాడుకోగలుగుతామని న్నారు. అదేవిధంగా ఆస్పత్రి యాజమాన్య ం ప్రజలకు అందుబాటులో ఉండాలని, రోగులను, బాధితులను ప్రేమతో, ఓపికతో చూడాలని, వైద్య ఖరు చ్చలు



కూడా పేదవారికి కూడా అందుబాటులోఉండేవిధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శేఖర్ అనంతు, మున్సిపల్ వైస్ చైర్మన్ నాగేశ్వరరావు, కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు, వల్లపుదాసు రామకృష్ణ, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రఘునాధపురం శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం రఘునాధపురం కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసం శనివారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ కృష్ణమాచార్యులు శ్రీ భగవత్ రామానుజుల మాస నక్షత్రం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా, శ్రీ భగవద్ రామానుజుల మూర్తికి, పంచామృతాలతో, వేదమంత్రోచనాలతో, ప్రత్యేక అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి నూతన వస్త్రాలతో పూలమాలలతో అలకరించి శ్రీ స్వామివారికి సహస్రనామార్చన అష్టోత్తర శతనామార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం ఆఖరి శనివారం కావడంతో ఆలయానికి పరిసర గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చేసి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. శనివారం సందర్భంగా ఆలయ క్షేత్ర పాలకుడైన అభయాంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. అనంతరం ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి చంద్రకళ దంపతులు భక్తులకు ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్‌కుమార్, ఆలయ కమిటీ సభ్యులు భోగ లక్ష్మీనారాయణ, బొద్దుల వెంకటేశం, సామల భాస్కర్, వల్లకాటి బాబురావు, బిజ్జాల ఆంజనేయులు, చింతపండు శ్రీధర్‌రావు, బల్ల నరహరి, బూరేల స్వామి, చేన్న నర్సింగరావు, కటకం శ్రీనివాస్, రాచకొండ వెంకటేశం, చేన్న బాల సిద్ధులు, కటకం సంతోష్, లోక వినయ్, చిప్ప సుదర్శన్, భీమనపల్లి విష్ణు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలియాస్‌రెడ్డి మృతి పట్ల ఎమ్మెల్యే సంతాపం

*మఠంపల్లి సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన మాజీ పిఏసిఎస్ చైర్మన్ గాదె ఎలియాస్‌రెడ్డి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. శనివారం హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆయన పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఎలియాస్‌రెడ్డి అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఎలియాస్‌రెడ్డి మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, గుండా బ్రహ్మరెడ్డి, ఇరుగు పిచ్చయ్య తదితరులున్నారు.

# చంద్రబాబు అరెస్టుకు నిరసనగా సీఎం జగన్ దిష్టిబొమ్మ దగ్ధం

*భువనగిరి ప్రభాతవార్త:*



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టును పట్టణ టిడిపి కమిటీ తీవ్రంగా ఖండించింది. అందుకు నిరసనగా అంబేద్కర్ చౌరస్తాలో ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు భక్తు శ్రీనివాస్ గుప్తా, భువనగిరి పార్లమెంట్ పిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ఆరేపల్లి రాము, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సిద్దగోని ధనంజయ గౌడ్, మాటూరి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి కనకరాజు, సైదులు, నాయుని విద్యాసాగర్, కృష్ణ, తోట నరసింహారావు, మాటూరు ఆంజనేయులు, సాయి తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి ఒక్కరు మట్టి వినాయకులనే పూజించాలి

*నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*



పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక క్కరు మట్టితో తయారు చేసిన వినాయకుడి విగ్రహాలతోనే పూజించాలని మాతరం యూత్ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త జింకల భాస క్కర్ శనివారం కోరారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన వినాయక విగ్రహాలను కొనుగోలు చేయవద్దని, మట్టి వినాయకులను మాత్రమే పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన వినాయక విగ్రహాలకు అనుమతి ఇవ్వవద ్దని స్థానిక తహసిల్దార్, మున్సిపల్ కమీషనర్ తీసుకోవాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన వినాయకులను పూజించి నిమజ్జనం చేసిన తర్వాత నీరు కలుషితమై ప్రజలకు కలరా, మలేరియా వంటి రోగాలు వస్తాయిని, ఆ నీటిని తాగిన పశువులకు కూడా ప్రాణహాని సంభవిస్తుందని దీని వలన మానవాళికి కూడా ప్రమాదం ఉందని అందుకే ప్రతి ఒక్కరు మట్టి వినాయకులనే పూజించి ఆ పూజలకు ప్రతిఫలం అందేలా ఆ విఘ్నేశ్వరుణ్ణి కోరుకోవాలని కోరారు.

# గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి

*మేళ్ళచెరువు సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్ళచెరువులో శనివారం జరిగిన గిరిజన సేవాలాల్ సేన 9వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాల వేడుకల సభలో సేవాలాల్ జిల్లా అధ్యక్షులు దారావత్ రవీంద్రనాయక్ మాట్లాడుతూ ఉన్నత స్థాయిలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. రాష్ట్రంలో గల గిరిజన తండాలన్నీ గ్రామ పంచాయితీలుగా ఏర్పాటు చేయడం, గిరిజనులకు 10శాతం రిజర్వేషన్లు కల్పించడం మనగిరిజనుల అదృష్టమని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని అభినందిస్తున్నామన్నారు. గిరిజన తండాలన్నీ అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. గిరిజన సేవాలాల్ సేన పతాకాన్ని ఆవిష్కరించారు. గిరిజనుల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమాలలో సేవాలాల్ సేన జిల్లా శాఖ బాద్యులు బాణోతు హుస్సేన్‌నాయక్, భూక్య బాలునాయక్, రాజునాయక్, గణేష్‌నాయక్, నాగునాయక్, సోయానాయక్‌తోపాటు అన్ని గ్రామాల గిరిజన సంఘాల నాయకులు, అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొనా న్నరు.

# గూడ్స్‌రైలు ఢీ కొని వ్యక్తి మృతి

*మేళ్ళచెరువు సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*



మండలంలోని రామాపురం సమీపాన శనివారం రైలే ్వలైన్‌పై ప్రియా సిమెంట్‌లో కాంట్రాక్ట్ కార్మికుడు జాట్ల తిరుపతి వెంకయ్య (29) పరధ్యానలో సెల్‌ఫోన్ మాట్లాడుతుండగా గూడ్స్ రైలు ఢీ కొని అక్కడికక క్కడే మృతి చెందాడు. మృతునికి గర్భిణీతో ఉన్న భార్య, ఒక కుమారుడు ఉన్నారు. బాదిత మృ తుని కుటుంబాన్ని రైల్వే శాఖ నుంచి, ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని, స్థానిక ప్రజాప్రతి నిదులంతా ముక్తకంఠం తో కోరారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చ కులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయ ణచార్యులు, లక్ష్మినరి ంహమూర్తి,



ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె పట్ల అధికారు బెదిరింపులు ఆపాలి

## సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యుడు ధనుంజయనాయుడు

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

ఈనెల 11 నుండి 17 వరకు సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్స వాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు కోరారు. శనివారం నేరేడుచర్ల సిపిఐ కార్యాలయంలో మండల సిపిఐ కార్యవర్గ సమావేశాలలో మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాటం మొదలుకొని నేటి ప్రత్యేక తెలంగాణసాధన కొరకు జరిగిన అన్ని పోరాటాలకు సిపిఐ పార్టీ నాయకత్వం వహించిందని, విద్యార్థులకు శాస్త్రీయ విదా ్య విధానం కావాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని, వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశ పెట్టాలని అనేక పోరాటాలు నిర్వహించి సాధించామని, రైతాంగానికి అవుట్ ఫుట్ సబ్సి డి కొరకు చేసిన పోరాట ఫలితమే తెలంగాణ ప్రభుత ్వం



ప్రవేశ పెట్టిన రైతుబంధు పథకంఅని పేర్కొన్నారు. ఈ సమావేశానికి మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి, మండల సిపిఐ కార్యదర్శి ఎల్లబోయిన సింహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐటియుసి పట్టణ ప్రధాన కార్యదర్శి గోరుగంతం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు పెద్దపీట వేస్తోన్న తెలంగాణ ప్రభుత్వం

## - బిఆర్ఎస్‌లో యువకుల చేరికలు

ముత్తారం, ప్రభాతవార్త.

రాష్ట్ర యువతరానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన నూతన యువ ఓటర్లు 20 మంది బిఆర్ఎస్‌లో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పెద్దపల్లిలోని జడ్పి కార్యాలయం ఆవరణలో వారికి పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో అల్లం ప్రశాంత్, పెయ్యల శ్రీనాథ్, ఒడ్నాల శ్రీకాంత్, మండల రమేష్, మండల అజయ్, పాంచాల అరవింద్, చంద రూపేష్, కేతిరి విజయ్‌కుమార్, మండల చందు, దామ రమేష్, దామ నరేష్, రాకేష్ గౌడ్, గసిగంటి అభిరామ్, ఎల్లంకి మాధవ్, పొన్నం రాజు, ద్యాగటి వినోద్, కొలిపాక రవితేజ, దొంగల మనోజ్ ఉన్నారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్ రూపకర్తలుగా భావించిన సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లు వారికోసం అనేక కార్యక్రమాలను చేపడుతున్నారని, యువకులు రాజకీయంగా రాణించాలని, అప్పుడే దేశ భవిష్యత్ మారుతుందని అన్నారు. మంథనిలో ఈ సారి గులాబీ జెండాను రెప ంపలాడించాలని, ఇందుకు సైనికుల్లా కార్యకర్తలు పని చేయాలని



ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, పిఎసిఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, సింగల్ విండో వైస్ చైర్మన్ రమణా రెడ్డి, మాజీ సర్పంచ్ చెలుకల అశోక్ యాదవ్, అడవీ శ్రీరాంపూర్ ఉప సర్పంచ్ మద్దెల దివాకర్, బిఆర్ఎస్‌గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మతి రమేష్, వార్డు సభ్యులు పెయ్యల రవి, సోమిడి శ్రీనివాస్, నాయకులు దుబాసి శ్రీనివాస్, నాంసాని సమ్మయ్య, గట్టు రమేష్, వొడ్నాల రవి, దామ రాజు, సట్ల సదయ్య, దామ మల్లేష్, సాద కుమార్, కలవేన సంతోష్ తదితరులున్నారు.

# భక్తులతో కిటకిటలాడిన హనుమాన్ ఆలయాలు

చందుర్తి, ప్రభాతవార్త.

శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని చందుర్తి మండల కేంద్రంలో గట్టు పెరమండ్ల హనుమాన్ ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. శ్రావణ మాసంలో చివరి శనివారం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తుల విశ్రాంతి కోసం రేకుల షెడ్డు నిర్మాణానికి ఇదే గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ కొంతం మల్లేశం, మటకం తిరుపతిలు విరాళాలు అందజేయగా, షెడ్ నిర్మాణానికి సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులి సత్యం గౌడ్, బత్తుల కమలాకర్, లింగాల మల్లయ్య, భాస్కర్, పిట్టల బాబు, మోతే బాబు, తోట శ్రీనివాస్, నాగరాజు, నర్స య్యతోపాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అలాగే చందుర్తి మండల కేంద్రంలో కూడా హనుమాన్ ఆలయ వార్షికోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు.

# కాళోజి తెలంగాణ సహజ కవి

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ బాషామృత సహజ కవిగా చరిత్రలో నిలచిన మ హానీయుడు కాళోజి అని మంథని విద్యార్థి యువత అధ్యక్షుడు కొండేల మారుతి అన్నారు. శనివారం కాళోజీ జయంతి వేడుకలను విద్యార్థి యువత కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత కవి అల్లం వీరయ్యను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాళోజి రచనలు ఎంతోమందిని కదిలించాయని వారు అన్నారు. త్వరలో మంథనిలో తెలంగాణ ఉద ్యమంలో మంథని నియోజకవర్గం పాత్ర ఆందోళన కారుల ప్రక్రియగా బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులు జో ్యతిరెడ్డి, డిగంబర్, పోరెడ్డి వెంకటరెడ్డి, లోకే రాజపవన్, తాటి బుచ్చయ్యగౌడ్, మండల చిన్న బాపు, సూర్యప్రకాశ్‌రావు పాల్గొన్నారు.




# ఆర్థిక సాయం అందజేత

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలంలోని చల్లూరు గ్రామంలో ఇస్లాం నగర్ కాలనీకి చెందిన ఎండి.హైదర్ మనవరాలు కాసింబి, షాదీ ఆదివారం రోజున ఉన్నందున ప్రజా సేవ సమితి సహాయ నిధి నుండి వారికి ఆడబిడ్డ కానుకగా రూ.5వేలు ప్రజాసేవ సమితి అధ్యక్షులు, మత పెద్దలు, గ్రామ పెద్దల సమక్షంలో ఎండి.హైదర్‌కు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సేవ సమితి అధ్యక్షులు మాటూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఇస్లాం నగర్‌కు చెందిన ఎండి.హైదర్ మనవరాలికి ఆడబిడ్డ కానుకగా రూ.5వేలు మా సేవ సమితి నుండి ఇవ్వడం సంతోషంగా ఉందని, భవిష్యత్తులో పేదింటి ఆడబిడ్డలకు మేము రూ.5వేలఉ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజాసేవ సమితి సభ్యులు మాటూరి బాలారాజు గౌడ్, పోతరాజు శేఖర్, చిధారపు వెంకటేశం, ఎండీ.మీరా, చల్లూరు గ్రామ పాలకేంద్రం చైర్మన్ ఉచ్చంతల భూపాల్, ఇస్లాం నగర్ కాలనీ పెద్ద ఎండి.బికారి, పోతురాజు మల్లయ్య, బొంత ఎల్లయ్య, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి శిక్షణ శిబిరంలో పాల్గొన్న నమిల మహేందర్ గౌడ్

రాజాపేట ప్రభాతవార్త:



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాదులో శనివారం నిర్వహించిన జిల్లా, బ్లాక్, మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ శిక్షణ శిబిరంలో రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ పాల్గొన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా శిక్షణ కొనసాగిందని ఆయన చెప్పారు.

# చాకచక్యంగా దొంగలు పట్టివేత

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

ఈనెల 4న తుక్కాపురం గ్రామానికి చెందిన పొనగాని స్వామి ఇంటి వద్ద భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన గుమ్మడి రాంబాబు, అతని భార్య లలితలు కలిసి మాయ మాటలు చెప్పి మోసం చేసి 11 1/2 తులాల బంగారు నగలు,రూ.25వేలు తీసుకొని పోగా, రాచకకొండ పోలీసు కమీషనర్ డీ.ఎస్.చౌహాన్ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి డివిఎస్పీ ఎం.రాజేశ్‌చంద్ర ఐపీఎస్ పర్యవేక్షణలో ఏసీపీ చౌటుప్పల్ వై.మొగిలయ్య, సీఐ రామన్నపేట్ సీహెచ్ మోతారామ్‌ల నేతృత్వంలో ఆత్మకూర్(ఎం) ఎస్ఐ డి.నాగరాజు, అతని సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి, నేరస్తులను పట్టుకొని, మోసపూరితంగా తీసుకున్న 11 1/2 తులాల బంగారు నగలు, నగదు రూ.25వేలను స్వాధీనం చేసుకొని, నింధితులను రిమాండ్‌కి పంపడం జరిగిందని, త్వరితగతిన నేరస్తులను పట్టుకొని, కేసును చేధించిన ఎస్ఐ నాగరాజుని, వారి సిబ్బందిని యాదాద్రి భువనగిరి డిసీపీ ఎం.రాజేశ్‌చంద్ర ఐపీఎస్ అభినందించారని ఎస్ఐ తెలిపారు.

# ఆర్థిక సహాయం అందజేత

*చండూరు,9సెప్టెంబర్,ప్రభాతవార్త:*

చండూరుకు చెందిన నిరుపేద పద్మశాలి వనం రాములు(80) ఇటీవల అనారోగ్యంతో మరణించారు. చేనేత పరిరక్షణ సేవా సమితి విన్నపం మేరకు వెంటనే స్పందించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్‌నేత 10వేల రూపాయలు పంపించగా, శనివారం సేవాసమితి సభ్యులు వనం రాములు కుటంబ సభ్యులకు అందజేశారు. అదేవిదంగా సమితి సభ్యులు 25కెజిల బియ్యం సమకూర్చగా, చండూరుకు చెందిన కర్నాటి మురళి మరో 25కెజిలను ఇవ్వడంతో మొత్తం 50కిలోల బియ్యాన్ని మృతుడు రాములు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు, దాతలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. సేవ చేసేందుకు ఎవరైనా ముందుకు వస్తానంటే సభ్యులుగా చేర్చుకునేందుకు సమితి సిద్ధంగా ఉందని వెల్లడించారు. మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నట్లు సభ్యులు తెలిపారు. ఈ



కార్యక్రమంలో అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శులు కర్నాటి శ్రీనివాసులు, చెరుపల్లి కృష్ణ, ఉపాధ్యక్షులు ఏలె శ్రీనివాసులు రాపోలు వెంకటేశం సంగెపు శ్రీను, సహాయ కార్యదర్శులు చెరుపల్లి నరేష్, రావిరాల అశోక్ ,వర్కాల విజయ్, కోశాధికారి కర్నాటి యాదయ్య, అధికార ప్రతినిధి రాపోలు జగదీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల సింహగర్జన సభను విజయవంతం చేయాలి

*మర్రిగూడ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*

ఈ నెల 10న ఎల్‌బినగర్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో జరిగిన బీసీల సింహగర్జన సభను విజయంతం చేయాలని కోరుతూ శనివారం బీసీ సంక్షేమ సంఘం నాయకులు బహిరంగ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బిసిలకు సముచిత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జనాభా దామాషా ప్రకారం దేశ జనాభాలో సగభాగం ఉన్న తెలంగాణ రాష్ట్రంలోని బిసిలకు 60 అసెంబ్లీ సీట్లు, ముఖ్య మంత్రి పదవి బిసిలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిసిలంతా ఐక్యంగా ఉంటూ రాజ్యాధికారం సాధించే దిశగా కృషి చేయాలన్నారు. ఈ సభకు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, జాతీయ, రాష్ట్ర



నాయకులు విచ్చేస్తున్నందున మండలంలోని బిసిలు అధిక స ంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయుకలు పందుల రాములుగౌడ్, వెంకటంపేట బాలయ్య, కుక్కడపు ముత్యాలుగౌడ్, జమ్ముల వెంకటేష్, చారి, రామన్న, రావుల రాములుగౌడ్, రమేష్, మల్లేష్, యాదయ్య, అంజయ్యగౌడ్ పాల్గొన్నారు.

# కాళోజీ రచనలు యువతకు స్ఫూర్తిదాయకం

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 9:*



ప్రజా కవి కళోజీ సత్యనారాయణరావు రచనలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ముడావత్ లక్ష్మణ్‌నాయక్, అన్నారు. శనివారం అనుముల మండలం నాయుడు పాలెం గ్రామంలో కాళోజీ 109వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజాకవిగా తెలంగాణ వైతాళికుడిగా, రచయితగా జీవితమే ఉద్యమంగా, ఉద్యమమమే ఊపిరిగా జీవించిన మహోన్నతుడు కాళోజీ అని కొనియాడారు. అయన రచనలు సామాజిక చైతన్యానికి స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని యువతకు అదర్శంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ముడావత్ జగన్‌బాబు, కందుల మదన్‌రెడ్డి, మందా సైదులురావుగౌతమ్, మేగావత్ లోక్‌నాథ్, కందుల నారాయణరెడ్డి, మేగావత్ మంగ్యానాయక్, రమావత్ సర్ధార్, బాణావత్ దీప్లా, కందుల రాజేందర్‌రెడ్డి, రమావత్ గోపి, మెగావత్ పాండు, జగన్, రావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల పండుగ

*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*



శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలం ఎలికట్టె గ్రామంలో ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను ప్రజలు శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మహిళలు అందంగా అలంకరించిన బోనం కుండలను నెత్తిన ఎత్తుకుని పూనకాలు ఊగుతూ ప్రధాన వీధుల గుండా డప్పు డప్పుళ్లతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. కొబ్బరికాయలు కొట్టి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. ఒడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టు దుర్మార్గపు చర్య

## దళిత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు

*కట్టంగూర్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*



టిడిపి అధినేత, మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు అరెస్ట్ చేయడం ఒక దుర్మార్గపు, హేయమైన చర్య అని తెలుగుదేశంపార్టీ తెలంగాణ దళిత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు విమ ర్శించారు. ఈమేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ కనీసం ముందస్తు నోటీస్, ఇవ్వకుండా, ఎటువంటి విచారణ లేకుండా, అర్ధరాత్రి అప్రజాస్వామికంగా అరెస్ట్ చేసిందని జగన్ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఎపిలో జగన్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిందని, చంద్రబాబు నాయుడు అరెస్టు చర్య కేవలం రాజకీయకక్షలో భాగంగా చేసిందేనన్నారు. జగన్ ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి చట్టాన్ని ఉల్లగించి, అక్రమంగా అరెస్ట్ చేసారని ఆయన తెలిపారు. చంద్రబాబునాయుడును బేషరత్‌గా విడుదల చేయకపోతే భవిష్యత్‌లో జగన్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు.

# అన్యరాష్ట్రాల వ్యాపారులకు అనుమతులు ఇవ్వొద్దు

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*

నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో అన్యరాష్ట్రాల నుండి వలస వచ్చిన వారు ఇక్కడి పరిస్థితులను గమనించి ఖాళీగా ఉన్న దుకాణ సముదాయాలను అత్యధిక మొత్తాలకు బాడుగకు తీసుకుని ప్రజలను మోసం చేయడానికి, ప్రస్తుత వ్యాపారాలనను దెబ్బతీసే విధంగా నాసిరకం వస్తువులను అందుబాటులోకి తెచ్చి తక్కువ ధరల ఆశజూపి ప్రజలను మోసం చేస్తున్న ఇతర రాష్ట్రాల వ్యాపారులకు ఇక్కడ వ్యాపారం చేయడానికి అనుమతులు ఇవ్వోద్దని నార్కట్‌పల్లి పట్టణ వ్యాపారస్థుల అసోసియేషన్ సభ్యులు శనివారం నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. వారు పోటీలు పడి మరీ 4 నుండి 5 లక్షల అడ్వాన్స్‌లు చెల్లిస్తామని నమ్మబలికి పట్టణ వాసులను మోసం చేస్తున్న అన్యరాష్ట్రాల వ్యాపారుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ఆయనను కోరారు.



# చంద్రబాబు నాయుడు అరెస్టు అప్రజాస్వామికం

*మర్రిగూడ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా శనివారం మండల కేంద్రంలో టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. జగన్‌కు, వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రెండు తెలుగు రాష్ట్రాలను అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తి వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు దోమల వెంకటయ్య యాదవ్, కార్యదర్శి పుప్పాల యాదయ్య, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పగడాల లింగయ్య, తెలుగు రైతు మండల కార్యదర్శి షేగువులు, కొండలచారి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి షర్ఫుద్దీన్, దండేడ్కర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ లైట్లను పంపిణీ చేసిన సామాజిక కార్యకర్త అరుణ్ సాగర్

*మర్రిగూడ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కొట్టాల గ్రామంలో శనివారం శ్రావణమాసం సంద ర్భంగా బోనాల పండుగను ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గ్రామ దేవతల ఆలయాలైన ముత్యాలమ్మ, సోమప్ప, పెద్దమ్మ తల్లి ప్రాంగణాల్లో రూ. 20 వేలు విలువ కలిగిన 10 వాట్ పవర్ కలిగిన రెండు సోలార్ లైట్లను సామాజిక కార్యకర్త, వార్డు సభ్యులు కల్లెట్ల అరుణ్‌సాగర్ ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా అరణ్ సాగర్ మాట్లాడుతూ సనాతన సంస్కృ తికి వారసత్వంలో భాగంగా గ్రామ దేవతలను కొలిచే విధానమే గ్రామాల్లో బోనాలుగా మొక్కులు తీర్చుకుంటారని, ఇటువంటి ఉత్సవాల్లో యువత భాగస్వాములు కావాలని, దీని ద్వారా సేవాతత్పరణలో నిమగ్నులవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంట యాదయ్య కవిత, కల్లెట్ల రాజు, కక్కునూరి వెంకటేష్, జనగాం శేఖర్‌గౌడ్, రాసాల సునీల్, కక్కునూరి దండయ్య, కల్లెట్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

*చింతపల్లి,9సెప్టెంబర్,ప్రభాతవార్త:*

చింతపల్లి మండల వార్త రిపోర్టర్ అలీ మాతృమూర్తి అస్వస్థకు గురై హైద్రాబాద్ మ్యాక్స్ క్యూర్ హాస్పిటల్‌లో గత వారం రోజులుగా చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న చింతపల్లి సర్పంచ్ ,నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి శనివారం ఆసుపత్రిలో వారిని పరామర్శించి వైద్యఖర్చుల నిమిత్తం 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ సందర్భంగా విలేకరి కుటుంబ సభ్యులు యాదగిరికికృతజ్ఞతలు తెలిపారు.

# నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఆజాన్ పోటీలు

## - రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ

**నల్లగొండటౌన్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** ఇస్లాం మతం పవిత్ర గ్రంధంగా పరిగణించబడే ఖురాన్ పోటీ అనేది ఖురాన్ చదివే నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి జరిగే ఒక కార్యక్రమం అని, పోటీలో పాల్గొనే అభ్యర్థులు లెక్కలేనన్ని గంటలు సాధన చేస్తారని వారిని హాఫీజ్ అని సంబోధిస్తారని రాష్ట్ర హోం శాఖ మంత్రి మహముద్ అలీ పేర్కొన్నారు. చిన్న వయసు నుంచే ఖురాన్ పట్ల వారి అభిరుచి, అంకితభావం ప్రదర్శించి నేర్చుకుంటారని ఇది నిజంగా ప్రశంసనీయమని తెలిపారు. శనివారం నల్లగొండ పట్టణం మదీనా మసీద్‌లో జరుగుతున్న రెండవ అఖిల భారత ఖురాన్, ఆజాన్ పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ పోటీలలో కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ తదితర రాష్ట్రాల నుంచి దాదాపు 150 మంది అభ్యర్థులు పాల్గొంటున్నారన్నారు. ఇలా వివిధ రాష్ట్రాల నుంచి నల్లగొండకు విచ్చేసి తమ ప్రతిభ కనబరిచిన అభ్యర్థుల ఔత్సాహాన్ని ఆయన కొనియాడారు. యువతలో ప్రతిభను వెలికి తీయడానికి ఖిరాత్ కమిటి నల్లగొండ వారు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా హాఫీజ్ ఖారీ నిజాము ద్దీన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ



ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, ఎస్పీ అపూర్వరావు, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి, జాయింట్ కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్, డిఎస్‌పి శ్రీధర్‌రెడ్డి, ఎస్‌బి డిఎస్‌పి సోమ్‌నారాయణ్‌సింగ్, తెలంగాణ హజ్‌కమిటి సభ్యులు, 26వ వార్డు కౌన్సిలర్ అజీజుద్దీన్ బషీర్, అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ జమాల్ ఖాద్రి, జాఫర్, సోహైల్, మాజీ కౌన్సిలర్, సీనియర్ నాయకులు అహ్మద్ కలీం, లతీఫ్, రావుల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

## పాల్గొన్న ఎంపి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మాజి మంత్రి జానారెడ్డి



**పెద్ద అడిశర్లపల్లి, 9సెప్టెంబర్, ప్రభాతవార్త :** పెద్ద అడిశర్లపల్లి మండల కేంద్రంలో స్థానిక జెడ్పీటిసి సభ్యులు అలుగుబెల్లి శోభరాణి ఏవి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జరిగిన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటి సభ్యులు, నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి , మాజీ సిఎల్పీనేత కుందూరు జానారెడ్డిలు స్వామివారిని దర్శించుకుని కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని అన్నారు. కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. స్వామివారి కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఆనందంగా ఉండాలని భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు. అంతకు ముందు ఎంపి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మాజి మంత్రి జానారెడ్డిలను టిపిసిసి సభ్యులు ,దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ బిల్యానాయక్ శాలువాలతో ఘనంగా సన్మాంచి, స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నేనావత్ బాలునాయక్, రామావత్ జగన్‌లాల్ నాయక్, వాడిత్య రమేష్ నాయక్, రవి నాయక్, టిపిసిసి సభ్యులు జాల నరసింహారెడ్డి, చారకొండ వెంకటేష్, వివిద మండలాలల ఎంపిపిలు, జెడ్పీటిసిలు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , సర్పంచులు, ఎంపిటిసిలు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ సంఘం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ కృష్ణ సాయి గోకులంను ప్రారంభించిన : మంత్రి జగదీష్‌రెడ్డి





**చింతపల్లి, 9సెప్టెంబర్, ప్రభాతవార్త :**

చింతపల్లి మండల కేంద్రంలో శ్రీ సాయి సన్నిధి ఆలయ ప్రాంగణంలో శ్రీ కృష్ణ గోకులం గోశాలను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ,దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలు శనివారం ప్రారంభించి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల వేద మంత్రోచ్ఛరణల మద్య పూర్ణ కుంభంతో కమిటి చైర్మన్ మంచికంటి దనుంజయ వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం గోశాల ప్రారంభోత్సవం సందర్భంగా గోశాలలో నిర్వహించిన రుక్మిణి కళ్యాణ మహోత్సవంలో కుటుంబసభ్యులతో కలిసి మంత్రి పాల్గొన్నారు. గోమాతను , మానవజాతిని రక్షించడంకోసం మనమందరం కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. గోమాత విశిష్టతను వివరించారు. సాయిబాబా ఆలయం, గోశాల ఏర్పాటు చేసి మంచి వాతావరణకోసం తపన పడుతున్న ఆలయ కమిటి సభ్యులను సహకరిస్తున్న దాతలకు, ప్రజలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం చింతపల్లి మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌ఆర్‌లో సిసిరోడ్డు పనులను, కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను, హైద్రాబాద్ హైవే రహదారి నుండి గడియ గౌరారం వరకు రూ. 2.56కోట్లతో ,హైద్రాబాద్ హైవే రహదారి నుండి నెల్వలపల్లి వరకు రూ. 1.76కోట్లతో చేపట్టనున్న పనులను మంత్రి శాసన సభ్యులు రవీంద్ర కుమార్, ప్రభాకర్‌రెడ్డి, కలెక్టర్ ఆర్. కర్ణన్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట పురపాలక సంఘంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.2.6 కోట్ల మంజూరు

## శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** పట్టణ అభివృద్ధిలో భాగంగా యాదగిరిగుట్ట పురపాలక సంఘానికి టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ. 2.6కోట్లతో నిధులు మంజూరు కావడంతో ఆ నిధులతో పట్టణంలోని 1వ వార్డు నుండి 12వ వార్డులలో సీసీ రోడ్లు టీయూఎఫ్ఐడీసీ నిధుల వెచ్చించి వేయుచున్న రోడ్లకు ప్రభుత్వ విఫ్ మరియు ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి చేతులమీదుగా, యాదాద్రి మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమేందర్‌రెడ్డి చేతులమీదుగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మెడబోయిన కాటంరాజ్ యాదవ్, వార్డు కౌన్సిలర్‌లు, గౌళీకర్, అరుణ్‌రాజేష్, బూడిద సురేందర్, సీసా విజయలక్ష్మి కృష్ణగౌడ్, ముక్కార్ల మల్లేష్‌యాదవ్, దండబోయిన అనిల్‌యాదవ్, ఆవుల మమతసాయి యాదవ్, తాళ్ళపల్లి నాగరాజుగుప్త, బిట్టు హరీష్, బబ్బురి శ్రీధర్, కో.ఆప్షన్ సభ్యులు పేరాబోయిన పెంటయ్యా, సయ్యద్‌భాభా, గొర్ల పద్మ, ఎం.డీ.రిజ్వానాయాకుబ్, మండల అధ్యక్షులు కర్రే వెంకటయ్య, గడ్డమీది



రవీందర్‌గౌడ్, పట్టణ పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్ ,కసావు శ్రీనివాస్‌గౌడ్, పపట్ల నరహరి, పెరబోయిన సత్యం, శిక శ్రీనివాస్, ముఃఖర్ల సతీష్, గుండ్లపాల్లి లింగం, కతేకర్ పవన్, కళ్యం స్వాతి సంపత్, గడ్డం చంద్రం, లకన్, గంజి సూర్యనారాయణ, నర్సిరెడ్డి, ప్రవీణ్, నరేష్, ఉదయ్, జమల్, వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు 1000 మెట్రిక్ టన్నుల యూరియా

**ప్రభాతవార్త, సూర్యాపేట :** రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరాకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. యూరియా కొరత విషయం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి దృష్టికి



తీసుకెళ్లినట్లు కలెక్టర్ తెలిపారు. స్పందించిన వ్యవసాయ శాఖ మంత్రి తక్షణమే జిల్లాకు 1000 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించేలా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. త్వరలో జిల్లాకు యూరియా చేరుతుందని, కొరత ఉన్న మండలాల్లో అవసరాన్ని బట్టి యూరియా సరఫరా చేయనున్నట్లు ఆయన తెలిపారు. రైతులు ఇబ్బందులు పడాల్సిన పనిలేదని కలెక్టర్ పేర్కొన్నారు.

# గవర్నర్‌ను కలిసిన గట్టు తేజస్వి నిఖిల్

**తుర్కపల్లి ప్రభాతవర్త:** తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకుడు, గుడ్ టైం బిల్డర్స్ ఫౌండర్ డైరెక్టర్ గట్టు తేజస్వి నిఖిల్ శనివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పట్రాన్ హోదాలో రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ ప్రెసిడెంట్ అయినటువంటి రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళ్ సై సౌందర్ రాజన్‌ను ఆమె అధికార నివాసం అయినటువంటి రాజ్ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.

